ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి



2లో...

కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 11, జులై 2023 16 పేజీలు

# 100 కోట్ల గన్ని సంచుల స్కాం..?

రికార్డులు స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

అధికార పార్టీ నేతల హస్తం..?



2లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆరుగాలం కష్టించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను రైతాంగం నష్టపోకుండా ప్రభుత్వం చూస్తుంది. రైతులు దళారులకు అమ్ముకోకుండా నేరుగా ప్రభుత్వ అనుబంధ సంస్థల ద్వారా కొనుగోళ్లు చేయడానికి వేలాది కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి యేట నిధులు కేటాయిస్తున్నారు. కానీ దళారులు వక్రమార్గంలో అధికార పార్టీ నేతలతో కలిసి గన్ని సంచుల్లో తప్పుడు లెక్కలు చూపించి గత నాలుగు సంవత్సరాల కాలంలో 100కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు రైతులు జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజుల క్రితం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం.





2లో..

# సింగరేణిలో డిప్యూటేషన్ల దందా

1904 మంది కార్మికుల వద్ద డబ్బు వసూలు

కోట్లాది రూపాయలు చేతులు మారుతున్న వైనం

వసూలు రాజులందరూ బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులే

జిఎం స్థాయి అధికారులు పాత్రదారులే

సింగరేణి డైరెక్టర్ పా విచారణ జరిపించాలని డిమాండ్

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అభియోగం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో నూతనంగా కార్మికులను తాత్కాలికంగా బదిలీ చేసే డిప్యూటేషన్ వ్యవహారం నడుస్తుంది. ఈ వ్యవహారం వల్ల దాదాపు పది కోట్ల రూపాయలు చేతులతు మారాయని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనులలో ఉన్న ఖాళీలను తాత్కాలికంగా పూరించడానికి అధికారులతో అధికర పార్టీ నాయకులు గుర్తింపు పొందిన సంఘంగా చలామణి అవుతున్న టిబిజికెఎస్ నాయకులు ఈ వ్యవహారంకు సూత్రదారులు, పాత్రదారులుగా వ్యవహరిస్తున్నారని రియాజ్ అహ్మద్ తీవ్రమైన అభియోగం చేశారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

2లో..

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023కు సంబంధించిన గ్రామాలలోని ప్రతి ఇంటిని పర్యవేక్షణ అధికారులు,ప్రత్యేక అధికారులు సందర్శించి చేపట్టిన పనుల వివరాలను నిర్దీత ఫారాలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రజావాణి అనంతరం సమావేశం నిర్వహించారు.





# 100 కోట్ల గన్ని సంచుల స్కాం..?

**మొదటి పేజీ తురువాయి..**

రికార్డులు స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అధికార పార్టీ నేతల హస్తం..?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆరుగాలం కష్టించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను రైతాంగం నష్టపోకుండా ప్రభుత్వం చూస్తుంది. రైతులు దళారులకు అమ్ముకోకుండా నేరుగా ప్రభుత్వ అనుబంధ సంస్థల ద్వారా కొనుగోళ్లు చేయడానికి వేలాది కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి యేట నిధులు కేటాయిస్తున్నారు. కానీ దళారులు వక్రమార్గంలో అధికార పార్టీ నేతలతో కలిసి గన్ని సంచుల్లో తప్పుడు లెక్కలు చూపించి గత నాలుగు సంవత్సరాల కాలంలో 100కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు రైతులు జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజుల క్రితం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. దీనితో తీగ లాగితే డొంక కదిలినట్లు గన్ని సంచుల బాగోతం ఒక్కొక్క మండలాల వారిగా బయటకు వస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లా అధికార పార్టీ నేతల అండదండలతో ఈ ప్రాంత డిసిఎంస్‌లు, ఐకెపిలు (ఇందిరా క్రాంతి పథకం), సింగిల్‌విండోలు ద్వారా కొనుగోళ్లు చేసే ప్రభుత్వ అనుబంధ స ంస్థలకు కరీంనగర్‌కు చెందిన ఓ బడా కాంట్రాక్టర్‌కు ఈ ఐదు మండలాలకు ఇక్కడి నుండి సంచులు ఇచ్చినట్లు తెలుసు_ంది. జమ్మికుంట మండల కేంద్రంలోని ఓ మారుమూలలో పాడుబడ్డ మిల్లు అద్దెకు తీసుకుని ఇక్కడి నుండి అన్ని మండలాలకు గన్ని సంచులు సరఫరా అవుతున్నట్లు తెలుసు_ంది. 2018 నుండి ఇప్పటి వరకు గన్ని సంచుల అక్రమ దందాలో 100కోట్ల పైచిలుకు మేరకు ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు, అధికారులు, ఒక్కరిద్దరి నేతల సహకారంతో అందినంత దండుకున్నట్లు తెలుస్తుంది. దీనితో ప్రభుత్వ ఖజనాకు గండి పడింది. గన్ని సంచులు డ్యామేజ్ కింద లక్షకు పైగా సంచులు లెక్కల్లో రాసినట్లు తెలుస్తుంది. కరీంనగర్‌కు చెందిన కాం ట్రాక్టర్ చేతికింద జమ్మికుంటలో పనిచేస్తున్న ఓ స్టోర్ రూం ఇంచార్జి గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో అందనత మేరకు ఆస్తులు కొనుగోలు చేసినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. మండలాల పరిధిలో మొన్నటి వరకు ఐకెపి కేంద్రాలు నడిపిన ఎపియంల పాత్ర సైతం ఈ స్కాంలో ఉన్నట్లు విజిలెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. హైద్రాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా ఈ గన్ని సంచులు కాం ట్రాక్టర్లకు కేటాయించడం జరుగుతుందని తెలుస్తుంది. ఒక ఐకెపి కేం ద్రంలో సుమారు ఒక ఫసల్‌కు 50లక్షల రూపాయల నుండి ఒక కోటి రూపాయల మేరకు తప్పుడు గన్ని సంచుల లెక్కలు రికార్డులో నమోదు చేసినట్లు తెలుస్తుంది. డిసిఎంస్‌లు ఉన్న వద్ద రైతుల కోసం యూరియా పంపిణీకి అనుమతులు ప్రభుత్వం ఇస్తే వారు వడ్ల కొనుగోళ్లకు కూడా అనుమతులు తీసుకుని గన్ని సంచుల కుంభకోణంలో పాత్రులైనట్లు తెలుస్తుంది. జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు రైతుల వద్ద సంవత్సరం క్రితం తక్కువ ధరకు కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని ఐకెపి కేంద్రాల వద్ద నేరుగా రైతుల నుండి



కొనుగోలు చేసినట్లు ప్రభుత్వ మద్దతు ధరలకు వడ్లు కొనుగోలు చేసినట్లు రికార్డులు సృషించుకున్నట్లు తెలిసింది. ఆ రైతులు చేసిన ఫిర్యాదు మేరకే ఈ గన్ని సంచుల స్కాంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేపట్టి కొనసాగుతున్నట్లు తెలిసింది.

**అధికార పార్టీ నేతల హస్తం..?**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 2018నుండి నిన్నటి రబీ సీజన్ వరకు ప్రభుత్వ పరంగా ఎన్ని లక్షల గన్ని సంచులు సరఫరా చేసారో.. వడ్లు కొనుగోలు చేసిన సంచుల సంఖ్య, డ్యామేజ్ జరిగిన సంఖ్య పరిశీలిస్తే 50శాతం సంచులు నేరుగా రైతుల నుండే కేం ద్రాలకు వడ్లు నింపుకుని సంచులు వచ్చినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విచారణలో వెల్లడవుతున్నట్లు తెలుసు_ంది. సొంత గన్ని సంచులు తెచ్చుకున్న రైతులకు ప్రభుత్వ పరంగా సంచి ధర కట్టించి రైతుకు ఇవ్వాలి అలాంటి నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఆ డబ్బు కూడా దళారులే దండుకున్నట్లు తెలుస్తుంది. హుజురాబాద్ ప్రాంతంలో జరిగిన ఈ గన్ని సంచుల స్కాంకు జిల్లాకు చెందిన అధికార పార్టీ నేతతో పాటు, ఈ ప్రాంతానికి చెందిన పలువురు అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు ఐదు మండలాల పరిధిలో వదంతులు గుప్పుమంటున్నాయి. అధికార పార్టీ నేతల అండదండాలు, సంబంధిత శాఖల అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో సంచుల కుంభకోణం జరిగి ఉండదని ఈ ప్రాంత రైతుసంఘం నేతలు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ ప్రాంతంలో జరిగిన గన్ని సంచుల బాగోతంలో కఠినంగా వ్యవహరించి సంపూర్ణ విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**కొసమెరుపు...** గన్ని సంచుల స్కాం బాగోతంలో జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాలకు జమ్మికుంటకు చెందిన ఒక వ్యాపారి తక్కువ ధరలకు పాత సంచులు సరఫరా చేసి గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 10కోట్ల రూపాయల మేర కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇచ్చినట్లు తెలుస్తుంది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు నేరుగా మిల్లులకు వచ్చే వరి ధాన్యాన్ని ఖాళీ చేసిన అనంతరం మిగిలిన పాత సంచులను రిపేర్లు చేసి తక్కువ ధరలకు సంబంధిత అధికారులకు సరఫరా చేసినట్లు విజిలెన్స్ అధికారులకు విచారణలో ఓ కొసమెరుపు తొంగి చూసినట్లు తెలుస్తుంది.

# సింగరేణిలో డిప్యూటేషన్ల దందా

**మొదటి పేజీ తురువాయి..**

ఈ డిప్యూటేషన్లన్ని కూడా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారి నుంచి ఒక్కొక్కరి నుంచి 50వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వీరి అవినీతి వల్ల సీనియర్ కార్మికులకు అన్యాయం జరుగుతుందని, అలాగేప్రమాదాలు జరిగిన కార్మికులకు కొంత కాలం సర్ఫేస్ పనులు లభించడం లేదని ఆయన అన్నారు. ఈ డిప్యూటేషన్ల పైరవీలన్ని కూడా అధికార పార్టీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గుర్తింపు హోదా అనుభవిస్తున్న టిబిజికెఎస్ నాయకులు పూర్తి స్థాయిలో కార్మికుల నుంచి వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో ఆయా ఏరియా జిఎం అధికారులకు, ఆ స్థాయి సంబంధిత అధికారులు కూడా ఈ నాయకులతో చేతులు కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న ఈ వ్యవహారంపై సింగరేణి డైరెక్టర్ పా బలరాం నాయక్ సమగ్రంగా విచారణ జరిపించి, లంచగొండి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని రియాజ్ అహ్మద్ డిమాండ్ చేస్తున్నారు. సింగరేణిలోని ఆర్జీ 1లో 331, కొత్తగూడెం ఏరియాలో 357, ఆర్జీ టూలో 112, ఆర్జీ త్రీలో 170,



భూపాలపల్లిలో 98, శ్రీరాంపూర్‌లో 257, ఇల్లందులో 36, బెల్లంపల్లిలో 34, మణుగూర్‌లో 317, మందమర్రిలో 114, కొత్తగూడెం ఏరియాలో 51, ఇలా మొత్తం 1903 మంది కార్మికులకు డిప్యూటేషన్లు జరిగాయని, ఇందులో జరిగిన అవినీతి బయట పెట్టాలని ఆయన కోరారు. అలాగే సింగరేణిలోని కొన్ని డివిజన్లలో కార్మికులు ఆదాయ పన్ను చెల్లించినప్పటికీ ఆదాయ పన్ను శాఖ కార్యాలలయంలో చెల్లింపులు చేయలేదని, తనకు సమాచారం ఉందని, ఆ విషయంలో కూడా త్వరలోనే వివరాలు బట్టబయలు చేస్తానని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు రాజలింగు, ఉమా మహేశ్వర్, అక్బర్ పాషా, గౌతం స్వామి, రాజేష్, మధుసూదన్, ప్రదీప్, సతీష్, సాయిక్రిష్ణ తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బిఎస్‌పి పార్టీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ ముస్తాబాద్ మండల కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూడిది నవీన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకార్మికులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి, అందరి ఆరోగ్యాన్ని కాపాడే సేవకులని, వేళాపాలతో పని లేకుండా వేకువ జామునే రోడ్లను, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడం వల్లే మనం ఇలా ఆరోగ్యంగా ఉంటున్నామని, అలాంటి కార్మికులు కోరుకునే న్యాయమైన డిమాండ్లను పరిష్కారించకుండా మోసం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వంను వెంటనే గద్దె దిగాలని డిమాండ్‌చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులు కోరుకునే న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పరిష్కరిస్తానని, గతంలోనే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది కోరుకునే డిమాండ్లను పరిష్కరించాలని, లేని యెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద



ఎత్తున పంచాయతీ కార్మికుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జోగెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్మేట వెంకటేష్, కార్యదర్శి భూదయ్య, కోశాధికారి హరిబాబు, పట్టణ అధ్యక్షులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తురువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ్ భారత్ మిషన్(గ్రామీణ) కార్యక్రమం కింద జిల్లాలో గుర్తించబడిన 15 గ్రామాలలో జరిగిన విలేజ్ సెల్ఫ్ అసెస్‌మెంట్ పరిశీలన క్షేత్రస్థాయి పరిశీలన ప్రత్యేక అధికారులు నిర్వహించాలని అన్నారు.ప్రతి ఇంటిలో పిట్స్ కలిగిన మరుగుదొడ్డి కలిపి ఉండాలని,చేతులు సబ్బుతో శుభ్రపరుచుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని,సెప్టిక్ ట్యాంక్ మరుగుదొడ్డి పనికిరాని నీటి కొరకు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని,తడిపొడి వ్యర్థాలను వేరు వేరుగా విభజించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు సురక్షితంగా అప్పగించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ మాట్లాడుతూ మంగళవారం నుండి స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ పరిశీలనలో ప్రత్యేక అధికారులు ఇంటింటిని పరిశీలించాలని అన్నారు.ప్రతి అధికారి 20 ఇండ్లను తప్పనిసరిగా పరిశీలన చేసి ఇంకుడు గుంత లేదా,కిచెన్ గార్డెన్,మరుగుదొడ్డి,రెండు చెత్తబుట్టలు పరిశీలించాలని అన్నారు.గ్రామాలలో నడకతో పారిశుద్ధ్యం,రోడ్డ పరిస్థితి,మురికి కాల్వల పరిశుభ్రత,ఇంకుడు గుంతలు,కంపోస్ట్ షెడ్డు తదితర వాటిని పరిశీలించాలని అన్నారు.అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ పరిశీలనకు కేంద్ర ప్రభుత్వ పరిశీలన అధికారులు జిల్లాలోని గుర్తించబడిన గ్రామాలలో తనిఖీలు చేయనున్నారని, ఆయా గ్రామాలలో ఈ కార్యక్రమం కింద చేపడుతున్న పనులను మండల ప్రత్యేక అధికారులు పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,మున్సి పల్ కమిషన్,జిల్లా సంక్షేమ అదికారి నరేష్,జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లా పౌరసరఫరాల అధికారి భీమ్‌కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తురువాయి..**

**- 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ బడిలో ఉండాలి**

**- మండలాల వారీగా ఎంపీడీఓ అధ్యక్షతన బృందాలు ఏర్పాటు చేయాలి**

**- వారం వారం నివేదిక సమర్పించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులందరితో ఆపరేషన్ ముస్కాన్ 9పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు రెస్క్యూ చేసిన పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలాల వారీగా ఎంపీడీఓ అధ్యక్షతన, ఎంఈఓ, ఏఎస్ఐ, కానిస్టేబుల్స్, అంగన్వాడీ సూపర్ వైజర్, సిఆర్‌పి, ఐసీపీస్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 తదితరులతో 16 టీంలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వారం వారం నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా సంక్షేమ అధికారి సంధ్య రాణి, ఏసీపీ విజయ్ సారధి, సిడబ్ల్యూసి చైర్ పర్స న్ ధనలక్ష్మి, డిఈఓ జనార్ధన్‌రావు, మెడికల్ ఆఫీసర్ లలిత, డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కో ఆర్డినేటర్ సంపత్, జిల్లా ఎస్‌సివెల్ఫేర్ అధికారి నేతినియల్, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రాజమనోహర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, సిడబ్ల్యూసి మెంబర్స్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ అధికారులు, చైల్డ్ లైన్ టీం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

**- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మైనారిటీలకు సంక్షేమ పథకాలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మొహ్మద్ అస్లాం, అతని అనుచరులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎంబి.అబు, నియన్ కురిషి, జిషన్ కురిషి, అమీర్, సజీద్, ఫిరోజ్, జాకిర్, అస్మా, సాహిర, అనూరి, రజియా, శ్రావణితోపాటు మహిళలు ఉన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అవినీతి, నియంత పాలనను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మైనారిటీలకు పథకాలు ప్రతీ ఒక్కరికి చేరాయని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిల్ల మల్లయ్య, ఎస్‌కె.అక్బర్ అలీ, సయ్యుద్ మసర్త్, ఎండి.సర్వర్ పాషా, భూతగడ్డ సంపత్, కదర్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, తాండూరి శ్రీమాన్, బొద్దుపల్లి శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.



### వృద్ధ మహిళలే లక్ష్యంగా దొంగతనాలకు

# పాల్పడుతున్న మహిళా నిందితురాలు అరెస్ట్

**- రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం, 8 తులాల వెండి స్వాధీనం**



ముస్తాబాద్, ప్రభాతవార్త.

వృద్ధ మహిళలే లక్ష్యంగా వారి ఆలోచన విధానాలను పక్కదోవ పట్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను ముస్తాబాద్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పత్రికా సమావేశంలో సిఐ ఉపేందర్ తెలిపారు. రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం, 8 తులాల వెండి స్వాధీన పరుచుకున్నామని అన్నారు. సోమవారం ముస్తాబాద్ ఎస్ఐ తన సిబ్బందితో నమ్మదగిన సమాచారం మేరకు ముస్తాబాద్ బస్టాండ్ వద్ద మధ్యాహ్నం 12గంటల సమయంలో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన గంభీరావుపేట గ్రామానికి చెందిన పాటి సునీత (భర్త: రాజనర్సు) 49 సంవత్సరాలు అనునామెను పట్టుకొని విచారించగా, తాను గంభీరావుపేట గ్రామ నివాసి అని, వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తానని తెలిపి, తాను ఈ సారి పంటలు బాగా పండకపోవడం వలన ఇల్లు గడవటం కష్టం అవుతుందని, ఎలాగైనా సులువగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని వృద్ధ మహిళల వద్ద నుంచి సులువుగా దొంగతనాలు చేయవచ్చు అనుకోని ఒంటరిగా ఉన్న వృద్ధుల వద్దకు వెళ్లి వారికి మాయ మాటలు చెప్పి తన వెంట తెచ్చుకున్న కల్లును తాగించి, వారిని పడుకొమ్మని చెప్పి, వారు పడుకున్నాక వారి మెడలలోని బంగారు ఆభరణాలను దొంగతనం చేస్తుదని, మే 09, 2023న నామాపూర్ గ్రామానికి చెందిన జంగిటి బాలవ్వ (భర్త: నాగయ్య) అనునామే వద్దకు వెళ్లి ఆమెకు కల్లు తాగించి ఆమె మెడలో నుంచి బంగారు గుండ్లు, పడిగెలు, వెండి గాజులు ఎత్తుకు వెళ్లడం, ఆ తరువాత జులై 03.2023 రోజున పోతుగల్ గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సవ్వ (భర్త: నాగమల్లయ్య) అనునామే ఫించన్ పైసల కోసం ముస్తాబాద్ బ్యాంక్‌కు రాగా ఆమెకు మాయ మాటలు చెప్పి ఆమెకు కల్లు తాగించి ఆమెను ముస్తాబాద్ చేపల మార్కెట్‌కు తీసుకువెళ్లి, పడుకోబెట్టి బంగారు చైన్‌ను ఆమె మెడలో నుంచి ఎత్తుకు వెళ్లడం జరిగింది. ఈ రెండు కేసులలో పాటి సునీతను ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందని సిఐ ఉపేందర్ వెల్లడించారు. ఈ రెండు కేసుల్లో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, కుమార్, దామోదర్, వెంకటేష్‌లను సిఐ అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తే అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వ్యక్తుల మీద పోలీసు వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నేరాల నియంత్రణలో, నేరస్తులకు శిక్షలు పడటంలో సిసి కెమరాల పాత్ర చాలా కీలకం అని, ప్రతీ ఒక్కరూ గ్రామాల్లో సిసి కెమరాల ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు. ఈ సమావేశంలో ముస్తాబాద్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ తదితరులున్నారు.

# కేసిఆర్ పాలనలో పెరిగింది అవినీతి, నిరుద్యోగం, ఆత్మహత్యలు

**- కల్వకుంట్ల కుటుంబ పాలన కూలదోస్తేనే యువతకు విముక్తి - ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల డబ్బు నెల రోజులలో ఎమ్మెల్యే వాపస్ ఇవ్వాలి - యువ పోరాటాల యాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి - రానున్నది అందరి క్షేమం కోరే ఇందిరమ్మ రాజ్యం - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**



గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రం కావాలని ఆకాంక్షతో అనేక మంది విద్యార్థులు, యువకులు, ఆత్మ బలిదానాలపై వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. కొట్లాడితెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న యాత్రలో భాగంగా గోదావరిఖనిలో సోమవారం నాడు యువ పోరాట యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు ఆసక్తికరమైన విషయాలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల ఖాళీలు ఒక లక్ష ఏడు వేల ఉద్యోగాలని, ఈ రోజు మూడు లక్షల యాభై వేల ఖాళీలకు పెరిగందని ఆయన తెలిపారు. కెసిఆర్ పాలనలో అవినీతి, నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, ఇవి పరిష్కారం కావాలంటే కేవలం కెసిఆర్ కుటుంబ పాలనను కూలదోయాలని ఆయన పిలుపునిచ్చారు. అంచెలంచెలుగా పెరిగిన ఈ నిరుద్యోగం ఫలితంగా వందలాది మంది యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దాదాపు 700 మంది విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని శివసేన రెడ్డి తెలిపారు. యువతకు ఇస్తానన్న నిరుద్యోగ భృతిని కెసిఆర్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రతి నిరుద్యోగికి ఒక లక్ష అరవై వేల రూపాయలు ఇవ్వాలని, అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తప్పక చెల్లించేలా యువజన కాంగ్రెస్ బాధ్యతలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

**రామగుండం ఎమ్మెల్యే చందర్ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బు వాపస్ ఇవ్వాలి**

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల బాధితుల నుంచి వసూలుచేసిన లక్షలాది రూపాయలు నెల రోజుల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజులలో బాధితుల డబ్బు వాపస్ చెల్లించకుంటే యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తారని ఆయన హెచ్చరించారు. రామగుండం ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లినా అక్కడ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువకులు అడ్డుకుంటారని ఆయన తెల్చి చెప్పారు. అమాయక నిరుద్యోగుల నుంచి ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు వసూలు చేసిన టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను ఎవరూ ఉపక్రమించరని ఆయన అన్నారు. లక్షల రూపాయలు ఇచ్చి ఏ ఆధారం లేక ఎంత మంది యువకులు ఆత మృత్యలకు యత్నాలు చేశారు. ఎందరు మృతి చెందారనే దానికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్‌చేశారు. ఇక్కడ ఏ ఊరికిపోయినా ఆర్ఎఫ్‌సిఎల్ ఆర్తనాదం వినిపిస్తుందని శివసేన రెడ్డి ఆవేదనతో అన్నారు. రామగుండం ఎమ్మెల్యే నిరుద్యోగుల నుంచి మాత్రమే కాకుండా భూ దందాలు, సెటిల్మెంట్, ఇసుక, బూడిద, ఇలా చేయని అవినీతి లేదని, రామగుండం ప్రజలు ఎమ్మెల్యే చందర్ అవినీతికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. రేపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి అవినీతి పరులపై తగిన విధంగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

**రామగుండం ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తున్నారు: మక్కాన్‌సింగ్**

రామగుండం ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని కోరుతున్నారని, ఇందిరమ్మ రాజ్యం కావాలంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. రామగుండం ప్రజలు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అవినీతి పాలనలో విసిగి వేసారి పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళిస్వామి, ముస్తాఫా, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, గట్లరమేష్, మారెల్లి రాజిరెడ్డి, తొటం సతీష్, నజీముద్దీన్ తదితరులున్నారు.

## 5వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె



ముత్తారం, ప్రభాతవార్త.

గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె ముత్తారం మండలంలో సోమవారం 5వ రోజుకు చేరుకుంది. వేతనాల పెంచాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్‌తో చేపట్టిన ఈ సమ్మెలో మండలంలోని కారోబార్లు, పంచాయతీ సిబ్బంది సమ్మె శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19వేలు వేతనంగా చెల్లించాలని, ఆలోఫ్ జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 రూపాయలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వ చెల్లించాలని, సిబ్బందికి పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ కల్పించాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన శ్రీనుబాబు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం శుక్రవారంపల్లె గ్రామానికి చెందిన దుండ్ర మధూకర్ తల్లి కొమురమ్మ ఇటీవల మరణించింది. సోమవారం దుండ్ర మధూకర్, ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం పరామర్శించారు. కొమురమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా మండలంలోని సందరెల్లి గ్రామానికి చెందిన మేకల ఓదెమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని, అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నాంసాని మల్లేష్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లెలపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతోపాటు పలువురు కాంగ్రెస్ నాయనాయకులు, కార్యకర్తలున్నారు.

## వరకవి సిద్దప్ప 120వ జయంతి వేడుకలు



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వరకవి సిద్ధప్ప 120వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరకవి సిద్ధప్ప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి మట్టిలో మాణిక్యంలా ఎదిగి అప్పటి పాలకులను తన రచనలతో మెప్పించి, తన పద్యాలతో ప్రజలను ఆలోచింపజేసి, కవిత్వం, రాజయోగం, కేవలం ఉన్నత వర్గాలకే కాదు సామాన్యులకు కూడా సాధ్యమని నిరూపించిన ఘనత వరకవి సిద్ధప్పదని కొనియాడారు. అలాంటి వ్యక్తి శాలివాహనుడు కావడం కుమ్మరులకు గర్వకారణం అని అన్నారు. పార్టీలకు అతీతంగా పలువురు నాయకుల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎదునూరి స్వామి, రమేష్, యువకులు ఎదునూరి గోపీక్రిష్ణ, దరిపల్లి వెంకటేష్, రాజశేఖర్, మహేష్, సంజీవ్, అఖిల్, సాయి, సంఘ సభ్యులు రామచంద్రం, మల్లయ్య, రాములు, రమేష్ తదితరులున్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై ఫిర్యాదు



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రామగుండం 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, 35వ డివిజన్ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు సోమవారం గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావుకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రెండవ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

### ఎమ్మెల్సీ కవితను కోరిన రెండవ ఎఎన్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమత

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



రెండవ ఎఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని, పనిభారం తగ్గించాలని రెండవ ఎఎన్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల మమత ఎమ్మెల్సీ కవితను కోరారు. సోమవారం ఎమ్మెల్సీ కవిత జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమతతో పాటు జయసుధ, జ్యోతి, పద్మ, శైలజ, జయప్రద, నీరజలు కలిసి రెగ్యులరైజ్ చేయాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ తమపై పడుతున్న పనిభారం తగ్గించాలని, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో తీవ్రమైన పని ఒత్తిడి ఉందని, మాతా శిశు సంరక్షణ సేవలు, గర్భిణీ స్త్రీల నమోదు మొదలు వారు ప్రసవించే వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు చేయించడం భారంగా ఉందని కవిత దృష్టికి మమత తీసుకువచ్చారు. ప్రసవం వరకు తోడుండడం, పిల్లలకు టీకాల కార్యక్రమం, గృహ సందర్శన సేవలు, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాలు, మలేరియా, డెంగ్యూ, వంటి కీటక వ్యాధుల నిర్మూలన, కుష్టు వ్యాధి నివారణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంతో పాటు సీజినల్ వ్యాధుల చికిత్సలకు అన్ని తామే చేస్తున్నామన్నారు. చాలా మంది 2వ ఎఎన్ఎంలు పదవివిరమణకు దగ్గరగా ఉన్నారని, వారిని అందుబాటులోఉన్న ఖాళీలలో సీనియారిటీ ఆర్ఓఆర్ ఆధారంగా ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని కవితకు విజ్ఞప్తి చేశారు. ముందుంగా ఎంపిహెచ్ఏ మాదిరిగా మూలవేతనం, పెట్టుకొని రెగ్యులరేజ్ చేయాలని మమత ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు

*గుండాల ప్రభాతవార్త:*

గుండాల మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు స్కూల్ ఐడి(గుర్తింపు) కార్డులు బత్తిని విజయ్‌కుమార్ జ్ఞాపకార్థంగా వారి సోదరుడు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రెండు తెలుగు రాష్ట్రాల ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ బత్తిని అర్జున్ గౌడ్ పంపిణీ చేశారు. ప్రభుత్వ బడిని ప్రోత్సహించాలని, ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు అవుతున్నారని, పాఠశాల అంటే దేవాలయం లాంటిదని, మనకు బోధించే గురువు దేవుడిలాంటివాడని, వారు బోధించి విద్యను సక్రమంగా విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని ఐలయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ యువజన నాయకులు గూడ మధుసూదన్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ యమగాని రాములు, గడ్డమీది మహోదయ గౌడ్, సుద్దాల ప్రభాకర్ తేజ, మిర్యాల కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, విద్యా కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు అమరేందర్, ఖదీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్లను కలిసిన బేడ బుడగ జంగాలు

*వలిగొండ ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి ఆధ్వర్యంలో నతూనంగా ఏర్పడిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కళ్లెం మత్తు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పర్వతం గిరి మాట్లాడుతూ.. మా బేడ బుడగ జంగాలు ఆర్థికంగా విద్యా, ఉపాధి పరంగా వెనుకబడినటువంటి మాకు దళిత బందులో ప్రత్యేక స్థానం కల్పించాలని, అదేవిధంగా జిల్లాలో జిల్లా భవనంకై 1000 చదరపు గజల స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పదించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ముగ్గు మత్స్యగిరి, ఎదురు గట్ల రాములు, మోతే చిన్న జంగయ్య, కళ్లెం రాములు, పర్వతం జన్నయ్య, ఎదురు గట్ల యాదగిరి, మోతె లక్ష్మయ్య, ఊబిది భాస్కర్, అన రాసి చంద్రయ్య, పర్వతం మహేష్, జిల్లాలోని

## నేటి యువతకు స్ఫూర్తినిస్తున్న జిజేఆర్ కప్ క్రీడలు

### గండూరి పావని కృపాకర్

*సూర్యాపేట, జులై 10, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలో అటహాసంగా ప్రారంభమైన జిజేఆర్ కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాల్లో బాగంగా సోమవారం 45వ వార్డులో ముగుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అత్యదిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామీణ పట్టణ స్థాయిలో మరుగునపడిన క్రీడాకారుల్లోని ప్రతిభను వెలిగే తీసేందుకే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేటని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిని మరియొక సారి గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, నాయకులు రాచకొండ శ్రీనివాస్, రంగు దిలీప్‌కుమార్, రఫీ, తేరటపల్లి సతీస్, బజ్జూరు శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, లతీఫ్, చారి విజయ, డాక్టర్ దుర్గాబాయి, డాక్టర్ శిరీష, మాదవి, గూడురు నిర్మల, మంజుల కందిబండ జ్యోతి, ముప్పారపు విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిపిఒ

*చొప్పదండి ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో చెపట్టిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య స్టేట్ లైజన్ ఆఫీసర్ విజయరావు పలువురు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్య పనులలో లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం కావడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను త్వరిగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, బిఎం రమేష్, వేణు, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శి ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## గడపగడపకు సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కరించడానికై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గడపగడపకు సంజయ్‌కుమార్ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని 11వ వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సమస్య సాధనకు కృషి చేస్తున్నాడు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కోరుట్ల, ప్రభాతవార్త



మాజీ టీచర్స్ యూనియన్ నాయకులు, బ్రాహ్మణ సంఘ మాజీ అధ్యక్షుడు బ్రహ్మన్నగారి బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని పెద్దపల్లి ఎమెమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మయ్య నాకు కోరుట్ల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులుగా ఉన్నప్పటి నుండి పరిచయమని, అతని సేవలు అనిర్వచనీయమన్నారు.

## యువకుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన రేవల్లి నరేష్ (27) అనే యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం నరేష్ అనే యువకుడు మద్యానికి బానిసై తన భార్యతో గొడవ పడ్డాడు. తీవ్ర మనస్థాపానికి గురైన నరేష్ శివారు ప్రాంతంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# జగిత్యాల వార్త

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టరేట్ ఎదుట ధర్నా

### నేటి నుంచి సమ్మె బాట

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు

### సూతారి రాములు డిమాండ్




*జగిత్యాల,ప్రభాతవార్త :*
గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు కోడిగుడ్డు బిల్లులు, మెస్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో గతంలో చేసిన పోరాటాల ఫలితంగా ఫిబ్రవరీ 15న వేతనాలను పెంచుతూ జీవో 8 జారీ అయినా నేటికి వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్యాశాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు, డిఈవోలకు వినతిపత్రాలు ఇచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వంటలు బంద్‌చేసి ఈ రోజు సమ్మె బాట పడుతున్నామని అన్నారు. అలాగే వంట కార్మికుల తొలగింపులను వెంటనే ఆపాలని, కార్మికుల గుర్తింపు కార్డులు, నియామకపత్రాలు అందించాలని కోరారు. కేరళ ప్రభుత్వం తరహాలోనే కనీస వేతనం రోజుకు 6 వందలు అందించాలని రాములు కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్, యూనియన్ జిల్లా కన్వీనర్ చెన్నవేని దశరథం, కో కన్వీనర్ హనుమంతు, కార్మిక సంఘ నేతలు కొంక బాగ్య, సంఘం పద్మ, ఎండి రజియా, అక్కవా, సఫియా బేగం, లక్ష్మి, నర్సు, విజయ, గంగు, కూరగంటి శ్రీనివాస్, అందె వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డా.అట్ల శ్రీనివాస్ రెడ్డికి సెక్సువల్ మెడిసిన్ క్రెడిట్ పాయింట్ సర్టిఫికేట్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*


FOGSI SEXUAL MEDICINE COMMITTEE
Certificate
of Participation
This is to Certify that
Dr Srinivas Reddy Atla



సెక్సువల్ మెడిసిన్ కమిటీ సోమవారం నిర్వహించిన ఒక ప్రత్యేక వెబ్ నార్‌లో ప్రముఖ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సెలర్ డా.అట్ల శ్రీనివాస్ రెడ్డికి సెక్సువల్ మెడిసిన్ క్రెడిట్ పాయింట్ సర్టిఫికేట్‌ను చైర్‌పర్సన్ సెక్సువల్ మెడిసిన్ కమిటీ డా.నీరజ్ జాదవ్ అందించారు. ఈ సందర్భంగా డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సైకో సెక్సువల్ మెడిసిన్, ఫెడరేషన్ ఆఫ్ ప్రసూతి గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా, ఇండియన్ కాలేజి ఆఫ్ ప్రసూతి, గైనకాలజీ సంయుక్తంగా జూన్ 15న నిర్వహించిన అంతర్జాతీయ వెబినార్‌లో విజయవంతంగా పాల్గొన్నందుకు గాను డా.నీరజ్ జాదవ్ చైర్‌పర్సన్ సెక్సువల్ మెడిసిన్ కమిటీ సైకో సెక్సువల్ హెల్త్ యందు క్రెడిట్ పాయింట్‌ను ప్రకటిస్తూ సర్టిఫికేట్‌ను అందించారన్నారు. లైంగిక ఆరోగ్యంపై ఒత్తిడి, డిప్రెషన్‌ల ప్రభావం తీవ్రంగా పడుతుంది. మానసిక సమస్యలను అధిగమించినప్పుడే ఆనందమయమైన దాంపత్య జీవితాన్ని గడుప గలుగతారని తెలిపారు. ఈ సందర్భంగా డా.లక్ష్మి శ్రీకాండే చైర్‌పర్సన్ ఐకాగ్, డా.అశోక్‌కుమార్ సెక్రెటరీ ఐకాగ్, అధ్యక్షులు హృషీకేశ్ పాల్, డా.మాధురిపటేల్ జనరల్ సెక్రటరీ, డా.ఆశా భక్షి ఇంచార్జ్ ఉపాధ్యాక్షులు, పలువురు కమిటీ సభ్యులు డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు.

## ఎమ్మెల్సీ రమణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

### ఎల్‌జి రాంకు నివాళులర్పించిన కవిత



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్‌జి రాం ఇటీవల మరణించగా నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. సోమవారం జగిత్యాలలోని రమణ నివాసానికి వెళ్లిన కవిత రమణ తండ్రి ఎల్జీరామ్ చిత్రాపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్, విద్యాసాగర్‌రావు, మాజీ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోకబాపు రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పిటిసి ప్రశాంతి, రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, ఎంపిపిలు, సర్పంచులు, కౌన్సిలర్లు కూసరి అనిల్, మల్లికార్జున్, ఆవారి శివప్రసాద్, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు సాగర్‌రావు ,సత్యంరావు, మహిపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దేశాయ్, హరి అశోక్‌కుమార్, కోరుకంటి రాము సుధాకర్‌రావు, కొలుముల రమణ, తదితరులున్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన గురువందన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడినటువంటి జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల ఉపాధ్యాయులను మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. రాష్ట్ర సహాధ్యాక్షులు, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మంచి సాంప్రదాయమని, ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రబాధ్యులు వెంకటరమణారావు, మదన్‌మోహన్‌రావు, అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు రాజేంధర్, రమేష్, రఘునందన్, రజనీకాంత్, రామకృష్ణ, మల్లికార్జున, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## హూండీ లెక్కింపు



*కొడిమ్యాల,ప్రభాతవార్త :*
కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం యొక్క హూండీలను సోమవారం లెక్కించడం జరిగింది. గత 5 నెలల నుండి హూండీ ఆదాయం రూ.5,18,980/- వచ్చింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ, నల్లగొండ గ్రామ సర్పంచ్ మల్లేషం, ఆలయ ఈవో మారుతి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

### నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

*జగిత్యాల,ప్రభాతవార్త :*
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ నిలుస్తుందని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మేదిని కళాక్షేత్రం వారి బోనాల పండుగ కార్యక్రమాల పోస్టర్లను ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే సాంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, నాట్యా చార్యుడు బొమ్మిడి నరేష్‌కుమార్, పాల్గొన్నారు.

## 12న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 12 బుధవారం రోజున జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి డా.బోనగిరి నరేష్, కరీంనగర్ జిల్లా యువజన, కరీంనగర్ నెహ్రూ యువ కేంద్ర అధికారి ఎం.వెంకట రాంబాబు తెలిపారు. ఈ జిల్లాస్థాయి యువ ఉత్సవంలో 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు యువతి యువకులు పాల్గొనవచ్చునని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవిత్వం, పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస పోటీలు, గ్రూపు సాంస్కృతిక పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. కవిత్వం, పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ పోటీలకు ప్రథమ బహుమతి రూ.1000/-, ద్వితీయ బహుమతి రూ.750/-, తృతీయ బహుమతి రూ.500/- ఉంటుందన్నారు. ఉపన్యాస పోటీలకు ప్రథమ బహుమతి రూ.5000/-, ద్వితీయ బహుమతి రూ.2000/-, తృతీయ బహుమతి రూ.1000/- ఉంటుందని వివరించారు. గ్రూప్ సాంస్కృతిక పోటీలకు ప్రథమ బహుమతి రూ.5000/-, ద్వితీయ బహుమతి రూ.2500/-, తృతీయ బహుమతి రూ.1250/-లు ఇవ్వబడతాయన్నారు. ఈ జగిత్యాల జిల్లాస్థాయి యువ ఉత్సవ్ గొల్లపల్లి రోడ్డులోని మినీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన యువతి, యువకులు నేరుగా ఈనెల 12న బుధవారం ఉదయం 9 గంటలకు గొల్లపల్లి రోడ్డులోని మినీ స్టేడియంలో నిర్వహించే యువ ఉత్సవ్‌లో పాల్గొనగలరు.




# రేషన్ డీలర్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో రేషన్ డీలర్ ఈరవత్రిని గంగాధర్‌పై గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామస్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన రేషన్ బియ్యంను పంపిణీ చేసే క్రమంలో తూకంలో అవకతవకలు చేస్తున్నాడాని, రేషన్ సరుకుల కొరకు వచ్చిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నారాని తెలిపారు. ఈ విధంగా రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న రేషన్ డీలర్ గంగాధర్‌పై చర్యలు తీసుకుని అతని రేషన్ డీలర్‌షిప్‌ను రద్దు చేయాలని తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు సరికెల మహిపాల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సిఐటియూ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డుపై బైఠాయించి సోమవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 10,11,12 తేదిలలో మూడు రోజుల పాటు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గోదావరి అర్బన్ బ్యాంక్ మెట్‌పల్లి పట్టణశాఖ ఆధ్వర్యంలో డ్రాయింగ్ కాంపిటేషన్స్




**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** గోదావరి అర్బన్ బ్యాంక్ స్థాపించి 10సం.లు పూర్తి చేసుకున్న తరుణంలో గోదావరి అర్బన్ బ్యాంక్ మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద హై స్కూల్‌లోని 7వ,8వ,9వ తరగతుల విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్స్ సోమవారం నిర్వహించారు. అనంతరం ఇట్టి కాంపిటేషన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జోగ నవీన్, కరస్పాండెంట్ వద్దాటి శ్రీహరి, బ్యాంక్ సిబ్బంది అన్నపూర్ణ, సంధ్య, ప్రదీప్, గణేష్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి నర్సయ్య (60) అనే వ్యక్తి తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది మామిడి తోటలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు అనీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## జిపి సిబ్బంది సమ్మెకు బిఎస్‌పి మద్దతు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట మండలంలోని గ్రామపంచాయితీ సిబ్బంది కార్మికులు చేపడుతున్న సమ్మె సోమవారం ఐదురోజులకు చేరింది. జిపి సిబ్బంది చేపడుతున్న సమ్మెకు బీఎస్పీ పార్టీ మద్దతు పలికి సంఘీభావం తెలిపింది. ముఖ్య అతిథిగా బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చి 9ఏళ్ల గడుస్తున్న గ్రామపంచాయితీ కార్మికులపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామపంచాయితీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందన్నారు. తెలంగాణ దొరల రాజ్యంలో మన ప్రజలకు న్యాయం జరగదని, బహుజన రాజ్యంలోనే న్యాయం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఇంచార్జ్ ఏగోళ్ల వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల స్వామి, మండల కార్యదర్శి గన్నారపు రమేష్, కోశాధికారి గంట్యాల తిరుపతి, కొండపల్కల సెక్టార్ అధ్యక్షుడు వాసాల భానుచందర్, నాయకుడు గట్టు లింగస్వామిదిరాజ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని మోసం చేస్తున్న విజయరమణారావు

**- ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను**

**- యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్ష పదవికి చంద్రశేఖర్ రాజీనామా**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని బినామీ పేర్లతో అక్రమ మట్టి దందా చేస్తూ కోట్ల రూపాయలను గడిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావుకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగే అర్హత లేదని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయరమణా రావు చేస్తున్న నియంతృత్వ విధానాలకు నిరసగా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు చంద్రశేఖర్ ప్రకటించారు. అనంతరం సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం లేని చోట పని చేయడం తన వల్ల కాదని, 15 ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం సొంత డబ్బులను వెచ్చించి అనేక మంది నిస్వార్థంగా పని చేసే కార్యకర్తలను తయారు చేశానని తెలిపారు. విజయరమణా రావు ఒంటెద్దు పోకడల వల్ల పార్టీని సర్వస్వంగా భావించిన అనేక మంది కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు పార్టీకి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించిన పూట్ల వరప్రసాద్, మంథని నర్సింగ్, బండి అనిల్, నల్లగొండ కుమార్ వంటి నాయకులు పార్టీకి దూరమయ్యారని తెలిపారు. విజయరమణా రావు తీరుతో పెద్దపల్లి నియోజక వర్గంలో యూత్ కాంగ్రెస్ ఉనికి కోల్పోనుందని అభిప్రాయ పడ్డారు. ఒక వైపు మట్టి, ఇసుక మాఫియా అంటూ బిఆర్ఎస్ పార్టీపై బహిరంగంగా ఆరోపణలు చేస్తున్న విజయరమణా రావు కొత్తపల్లిలో బినామీ పేర్లతో జరిపి మట్టి దందాపై సమాధానం చెప్పాలని నిలదీశారు. రేపు ఎన్నికల్లో గెలిచినా కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితి లేదని, పార్టీకి వెన్నుపోటు పొడిచి ఇతర పార్టీలో చేరడం ఖాయమని ఆరోపించారు. విజయరమణా రావు వేధింపులు భరించలేక మరికొంత మంది నాయకులు పార్టీకి రాజీనామా చేయబోతున్నారని చంద్రశేఖర్ తెలిపారు.

## జాయింట్ ఫోరం ఫర్ట్ రెస్టోరేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఆధ్వర్యంలో ఈ నెల 23న హైదరాబాద్‌లో జరిగే కన్వెన్షన్ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ పెద్దపల్లిలోని ఎల్ఐసి కార్యాలయంలో సోమవార రాష్ట్ర స్థాయి ఐక్య సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ బాధ్యులు గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తరువాత పెన్షన్ అందకుండా చేసేందుకు పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని తీసుకు వచ్చి పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసిందని, జిల్లాలో ఉన్న రైల్వే, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఉపాధ్యాయ సంఘాలతో జాయింట్ ఫోరం ఏర్పరిచి ఈ నెల 23వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాయింట్ కన్వెన్షన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నుంచి గద్దె శ్రీనివాస్, కాంపల్లి లక్ష్మణ్, టిపిటిఎఫ్ నుంచి పోచయ్య, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నుంచి రాంకిషన్ రావు, శ్యాసుందర్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నుంచి సత్యనారాయణ, దినేష్, వేణుగోపాల్ రెడ్డి, అనిల్, శివమణి, ఆనంద రెడ్డి తదితరులున్నారు.



## నిరవధిక సమ్మెలోకి దిగిన మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సోమవారం నుంచి నిరవధిక సమ్మెలోకి దిగారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సమ్మె శిబిరంలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 8 అమలు చేసి మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, కేరళ రాష్ట్రం తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వంట పాత్రలు, కోడిగుడ్లు, వంట గ్యాస్, పప్పులు, నూనె, చింతపండు తదితర వంట వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఒక పక్క నిత్యవసర ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయని, మరోపక్క స్కూల్స్ ప్రారంభమై ఫీజులు కట్టలేక రెక్కాడితే గానీ డొక్కాడని కార్మికులు ఎలా పనులు చేయాలని అన్నారు. కనీస పనికి కనీస వేతనం, మినిమం 6వేల రూపాయలు ప్రభుత్వం వారికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్, జిల్లా అధ్యక్షులు బండారి వసంతతోపాటు లక్ష్మి, పారకుల కళావతి, ఓదెల రమేష్, ఎండి.అంజు, మధ్యాహ్న భోజన కార్మికులున్నారు.

## ఈ నెల 12న పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సీపెల్లి రవీందర్, బాలసాని లెనిన్ పిలుపు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మంత్రుల ఉప సంఘం, తిరుపతి రావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న యూనిఫారం ఇవ్వలేదని, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరని, పారిశుద్ధ్య కార్మికులు లేరని, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాలుగేళ్ల నుంచి ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ రూ.5177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వారు వాటిని కనీసం విడుదల చేయడం లేదని అభ్యంతరం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్, లెక్చరర్స్ ఖాళీ ఉన్నా, వాటిని భర్తీ చేయడం లేదని, కనీసం ఒక్క డిఎస్‌సి ఇప్పటి వరకు వేయలేదని దుయ్యబట్టారు. జిల్లా వ్యాప్తంగా జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, నాయకులు లిటిల్, మహేష్ తదితరులున్నారు.



# జనహితకు అధికారుల గైర్హాజరు..

**-ప్రతివారం రాని జనం,అధికారులు**

**-పట్టించుకోని ఉన్నతాధికారులు**

**-ప్రొగ్రాం పై జనంలో లేని అవగహన**

**-తూతూ మంత్రంగా నిర్వహిస్తున్న ప్రొగ్రాం**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం తహీసల్దార్ కార్యాలయంలో జనహిత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కానీ ప్రజా సమస్యలను మండల స్థాయి అధికారులకు విన్నవించుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారనే అవగహన ప్రజల్లో లేకుండా పోయింది. దీంతో ప్రతి సోమవారం ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు. వచ్చిన ఇద్దరు, ముగ్గురు అధికారులు నామమాత్రంగా గంట సేపు కూర్చోని, తిరిగి వెళ్లిపోతున్నారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యహ్నం 1.30 గంటల వరకు నిర్వహించాల్సిన జనహితకు కేవలం మూడు, నాలుగు శాఖల అధికారులు రావడం, మిగితా శాఖలు గైర్హాజర్ కావడం పరిపాటిగా వస్తుంది. ఇదంతా తెలుసుకున్న ప్రజలు జనహిత కార్యక్రమం పూర్తిగా నమ్మకం పోయింది. అంతేకాకుండా జనహిత కార్యక్రమాన్ని పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో అధికారులు జనహిత ప్రొగ్రాంను మరిచిపోయారు. వారితో పాటు జనం కూడా మరిచిపోయారు. సోమవారం నిర్వహించిన జనహిత కార్యక్రమానికి నాలుగు శాఖల వారు హాజరు కాగా, అందులో కూడా కొందరు అసిస్టెంట్‌లు రావడం విశేషం. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే జనహిత కార్యక్రమం మండల ప్రజలకు సద్వినియోగం చేసుకునేలా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు.




## బోర్డు లేని తహసీల్దార్ ఆఫీస్

**-పేరు రాయించేందుకు తీరిక లేని అధికారులు**

**-నెలల తరబడి నోచుకోని వైనం**

**-పట్టించుకోని అధికారులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల తహసీల్దార్ కార్యాలయానికి బోర్డు లేకుండా పోయింది. మండలానికి మేజిస్ట్రేట్ అయిన కార్యాలయానికే పేరు లేకపోతే, మిగితా కార్యాలయాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. నిత్యం పదుల సంఖ్యలో ఆయా ప్రాంతాల నుంచి భూముల రిజిస్ట్రేషన్ పనుల మీద వచ్చే వారికి తహసీల్దార్ కార్యాలయంకు బోర్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆరు నెలల క్రితం తహసీల్దార్ కార్యాలయంకు మరమ్మతుల పనులు చేయించగా, పాత బోర్డు స్థానంలో మరమ్మతులు చేయడంతో,తిరిగి ఆ స్థానంలో బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయంకు బోర్డు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కోనరావుపేట సెస్ ఏఈగా దివ్య

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల సెస్ ఏఈగా దివ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన పృధిరాజ్ బదిలీ పై వెళ్లిపోగా, ఆయన స్థానంలో ఎల్లారెడ్డిపేట ఏఈగా విధులు నిర్వహించిన దివ్య ఇక్కడికి బదిలీ పై వచ్చారు, అక్కడి రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సెస్ వినియోగదారులకు కరెంట్ కష్టాలు రాకుండా కృషి చేశారు. కోనరావుపేట మండలంలో అదేస్థాయిలో సేవలందించేందుకు కృషి చేస్తానని దివ్య పేర్కొన్నారు.

## తహసీల్దార్ ఆఫీస్‌ను ముట్టడించిన కార్మికులు

కోనరావుపేట,ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ తహసీల్దార్ ఆఫీస్‌ను సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు,ఏరియర్స్ తో సహా పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజనం కార్మికులకు గౌరవ వేతనంగా రూ.2 వేలు ప్రకటించి, 11 నెలలు గడుస్తున్నప్పటికి ఆ ఊసే లేకుండా పోయిందన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, కొత్త మెనూను సవరించాలన్నారు. గుడ్డకు అదనంగా బడ్జెట్ కేటాయించి, అనరమైనా గ్యాస్ సబ్సీడిని అందజేయాలన్నారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వమే జారీ చేయాలన్నారు.అక్రమ తొలగింపులు అరికట్టి, రాజకీయ వేధింపుల నిలిపివేసేలా చర్యలు తీసుకోవలన్నారు. తమ న్యాయమైనా డిమాండ్లను సానుకులంగా ప్రభుత్వం స్పందించి, పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రవికాంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, విమల, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలకు కృషి

**-ఎంపీపీ చంద్రయ్యగౌడ్**

కోనరావుపేట,ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం కొద్ది రోజులు నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు తన ఎంపీపీ చాంబర్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైనా డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు దృష్టికి తీసుకవెళ్లి, త్వరలోనే సమస్యలను పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ సర్కిల్ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్జీఓ నాయకులు

తిమ్మాపూర్.ప్రభాత వార్త:



తిమ్మాపూర్ సర్కిల్ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గారిని టీఎస్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నా పరిధిలోని మన ఉద్యోగులు చేపట్టే ప్రతి సేవ కార్యక్రమానికి నా వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో టీఎస్జీవో తిమ్మాపూర్ అధ్యక్షులు సోలు కిషన్,కార్యదర్శులు నాగరాజు,ప్రసాద్‌రెడ్డి, పవన్, ఓంప్రకాష్, రామస్వామి, రాజయ్య పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజిలలోని మౌళిక వసతులను కల్పించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలోని ప్రవేటు కాలేజిల ఫీజుల దోపిడి అరికట్టలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రవేటు కాళశాలలో అధిక ఫీజుల వసులు చేయడం జరుగుతుందని ఆరోపించారు.ప్రభుత్వ కళాశాలలో మౌళిక వసతులు టాయిలెట్స్,త్రాగు నీరు వంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఖాళీగా ఉన్న టిచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. అద్దె భవనంలో నడుస్తున్న కళాశాలలకు నూతన భవనాల నిర్మించాలని అన్నారు. విద్యార్థి స్కాలర్‌షిప్ 10వేల రుపాయలు ఇవ్వలని డిమాండ్ చేశారు.ఏడేళ్లు గడుస్తున్న మధ్యాహ్న భోజనం అమలు చేయలేదని అన్నారు.ఉచిత బ్యాబుల పంపిణి కేవలం కొంత మందికి మాత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత టాబులు పంపిణి చేయాలని సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకులు శ్రావణ్, మధు, గణేష్, సాయి, తేజ, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మ్యాకల జగ్గవ్వ కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. జగ్గవ్వ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మ్యాకల శ్రీనివాస్, పొన్నం శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

# అనారోగ్యానికి కేరాఫ్ నాణ్యతలేని హోటళ్లు

- మంచి ఆహార పదార్థాలు తయారు చేయడం మరిచిపోయిన హోటళ్లు
- అపరిశుభ్ర వాతావరణంలో పదార్థాల తయారీ





**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో బేకరీలు, స్వీట్ హౌస్‌లు, చాయ్ హోటల్స్, కాఫీ సెంటర్లు, కచోరీ బండ్లు, మిర్చి స్టాల్స్, పావ్ బాజీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, బకెట్ బిర్యానీ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, ఎక్కడ కూడా అధికారులు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం ప్రజలకు అందిస్తున్నారో లేదో అని అధికారులు హోటళ్లను తనిఖీలు చేయడం లేదు. దీంతో యజమానులు అపరిశుభ్ర వాతావరణంలో నిబంధనలు పాటించకుండానే ఇష్టం వచ్చినట్లు ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. సిరిసిల్ల జిల్లా ఏర్పడడంతో పట్టణంలో నూతన కార్యాలయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, హోటళ్లు, బిర్యానీ సెంటర్లు అధికంగా వెలిశాయి. వినియోగదారులకు తొందరగా తినాలని, భోజనం చేయాలని ఆత్రుతలో హోటల్‌లో తయారు చేసే పదార్థాలు నాణ్యతతో తయారు చేస్తున్నారా లేదా అనేది గమనించకుండా పోవడంతో వీరికి కలిసి వస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఉన్నాడో లేదో.... ఎవరికి తెలియదు. హోటళ్లపై తనిఖీ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో హోటల్ యజమానులు ప్రజల ఆకలిని ఆసరా చేసుకుని అపరిశుభ్ర వాతావరణంలో, కల్తీ పదార్థాలు, నాణ్యత లేని కిరాణా సరుకులు, తక్కువ ధర ఆయిల్, మార్కెట్లో దొరికే తక్కువ ధరలో కూరగాయలు, కిరాణా సరుకులతోఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. అసలే వానాకాలం, ఈగా కాలం పరిశుభ్రత, నాణ్యత లేని ఆహార పదార్థాలు తింటే హాస్పిటల్‌కి పోవడం ఖాయం. చిన్న పిల్లలు, విద్యార్థులు, పెద్దలు, సాయంత్రం సరదాగా స్నాక్స్ అంటూ చిరు తిండ్లు తింటున్నారు. కొద్ది రోజుల తర్వాత వారికి తెలియకుండానే పిల్లలు, పెద్దలు అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో హాస్పిటల్‌లో వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. మానవతా దృక్పథం లేకుండా పోయింది. బిజినెస్ దృష్టితో మంచి ఆహారాన్ని అందించడం ఎప్పుడో మర్చిపోయారు. పట్టణంలో ఉన్న హోటళ్ల పేర్లు మాత్రం పెద్దపెద్ద అక్షరాలతో ఆకర్షణీయంగా బోర్డులు తయారుచేసి ప్రజలను ఆకర్షించడానికి పెడుతున్నారు. హోటల్ లోపలికి పోతే మాత్రం నాణ్యమైన ఫుడ్ దొరకడం లేదు. కచోరీ సెంటర్లపై టిఫిన్ సెంటర్లపై బార్ అండ్ రెస్టారెంట్లపై మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మరియు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు చేసి పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే చర్యలు**

**- మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ భీమనపెళ్లి సత్యనారాయణ**



సిరిసిల్ల పట్టణంలో హోటళ్లు, కచోరీ బండ్లు, మిర్చి బండ్లు, బిర్యానీ సెంటర్లు, మెస్‌లు, చాట్ బండార్లు, బార్ అండ్ రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్ల యజమానులు ఎవరైనా సరే అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారుచేసినా, కుళ్లిపోయిన ఆహార పదార్థాలతో హోటల్‌లో పదార్థాలు తయారు చేసినా వారిపై తనిఖీలు చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని హోటల్‌ను సీజ్ చేస్తామని సిరిసిల్ల మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ భీమనపెళ్లి సత్యనారాయణ తెలిపారు.

## ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి

- అగ్నిగుండ ప్రవేశాలకు భారీగా భక్తులు






**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో పెద్దపట్నం మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొన్నారు. పెద్దపట్నం అగ్నిగుండం బ్రహ్మోత్సవాల్లో ఇతర రాష్ట్రాల నుండి భక్తులు ప్రతి సంవత్సరం హాజరవుతారు. ఆలయంలో ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేసి శ్రీ మల్లిఖార్జున స్వామి కథ భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి మాట్లాడుతూ.... ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లిఖార్జున స్వామి అని భక్తుల కోరికలు తీర్చే దేవుడు అని పేరు గాంచిన దేవాలయం ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం ప్రజలంతా మల్లన్న ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ప్రజలంతా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. అలాగే తెల్లవారుజామున ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య అలాగే వేద పండితులతో అగ్ని గుండాన్ని ఏర్పాటు చేసి తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఒక భక్తుడు అగ్ని గుండంలో పడగా వెంటనే 108 అంబులెన్స్‌లో హాస్పటల్ తరలించారు. అతనికి ఎలాంటి ఇబ్బందులు లేదని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ ఈవో బి. సదయ్య, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆలయ కమిటి మాజీ డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, డాక్టర్ డి. రాజన్న, కనికి రెడ్డి సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకట స్వామి, బత్తుల రమేష్, క్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, రౌతు సువర్ణ జలపతి, నాయకులు బోడకుంట నరేష్, మధ్యల నర్సయ్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. తదితర నాయకులు భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుల్తానాబాద్ సిఐ జగదీష్, ఆలయ బందోబస్తు ఇంచార్జ్ జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ, పోత్కపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- అధికారులు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఓటు నమోదు కార్యక్రమాలపై అధికారులకు పలు ఆదేశాలు,సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటు హక్కు నమోదుపై జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన,ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.పాఠశాలలు,కళాశాల స్థాయి నుండి విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడం ద్వారా నిజమైన,ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా సిద్ధం చేయవచ్చని అన్నారు.ఓటరు నమోదు,మార్పులు చేర్పులకు సంబంధించిన నిర్ణీత ఫారాలను వినియోగించే అంశాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం-6,అభ్యంతరాలు,తొలగింపులకు ఫారం-7,మార్పులకు ఫారం-8ల ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అంగవైకల్యం కలిగి ఉండి 18 ఏండ్లు నిండిన వారికీ ఓటరుగా నమోదు చేసుకోవాలని,పిడబ్ల్యూడి ఓటరుగా గుర్తించాలని సూచించారు.జిల్లాలోని ప్రజలకు ఫారాల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చని,ఇప్పటికే 17 ఏళ్లకు పైబడిన వారు కూడా తమ పేరును స్థానిక బూతుస్థాయి అధికారులు,రెవెన్యూ కార్యాలయాల్లో లేదా ఎన్‌విడిఆర్ ద్వారా కానీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,మున్సిపల్ కమిషనర్,జిల్లా సంక్షేమ అధికారి నరేష్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లా పౌరసంబంధాల అధికారి భీమ్‌కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

- డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్‌ఫెడరేషన్ మండల కమిటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఆర్‌సి కమిటీని వెంటనే నియమించి మధ్యంతర భృతి 40% ప్రకటించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత పీఆర్‌సి, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని అన్నారు. అనంతరం ఇల్లందకుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు సీహెచ్ వేణు, ఎస్.సంపత్‌లు మాట్లాడుతూ బడిబాటలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, పెండింగులో ఉన్న రెండు డీఏలను, మెడికల్ బిల్లులను, జిపిఎఫ్ లోన్లను వెంటనే విడుదల చేయాలని, అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జమ్మికుంట జోన్ కన్వీనర్ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు సీహెచ్ వేణు, ఎస్.సంపత్, జమ్మికుంట జోన్ కన్వీనర్ ఏ.శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సదానందం, కమితీ సభ్యులు వెంకట్రాజం, సమ్మిరెడ్డి, శంకర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్‌లో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు సరిగ్గా లేని 55 బైక్‌లను, 9 ఆటోలను, ఒక కారును సీజ్ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీసు బాధ్యతని, కాలనీలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వాస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని అన్నారు. అద్దె డబ్బులు ఎక్కువ ఇస్తామని అనగానే వివరాలు తెలుసుకోకుండా ఇండ్లు ఇస్తే తరువాత అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఎసిపి సూచించారు. శాంతి భద్రల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, ఎస్ఐలు సమ్మయ్య, స్వామి, వెంకట్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# దరఖాస్తులను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 229 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 229 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పొరేషన్‌కు 30, తహసిల్దార్ కొత్తపల్లి 19, తహసిల్దార్ మానకొండూర్ 15 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 165 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జీవీ



శ్యాం ప్రసాద్ లాల్, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, జడ్పి ప్రియాంక, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్‌లో ప్రారంభమైన చిన్న పిల్లల గుండె చికిత్సలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** చిన్న పిల్లలు పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు అనగా కంజినైటల్ హార్ట్ డిసీజెస్‌లకు మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరిగింది. గతంలో కూడా కేవలం 1.75 కేజీల చిన్న పాపకు కూడా ఇలాంటి ఆపరేషన్ చేయడం జరిగగా ఇటీవల కాలంలో ఇటువంటి గుండె సమస్యలకు కేవలం హైదరాబాదులో మాత్రమే చికిత్స లభించేది కానీ ఇప్పుడు మన కరీంనగర్ వాస్తవ్యులు డాక్టర్ రాజా విజయేందర్ రెడ్డి చిన్నపిల్లల గుండె సమస్యలు నిపుణుల ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్‌లో పూర్తి స్థాయి గుండెకు సంబంధించిన ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహించబడతాయి. ఇలాంటి చిన్న పిల్లల గుండె సమస్యతో పెద్దపల్లికి చెందిన జోయా అంజుమ్ అనే 9 సంవత్సరాల పేషంటు రేనే హాస్పిటల్‌ని సంప్రదించగా వారికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఉచితంగా శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి నేడు డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ రాజా విజయేందర్‌రెడ్డి చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు, డాక్టర్ దినకర్ తాటిమట్ల ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ యూసఫ్ మహమ్మద్ రఫీ కార్డియో థోరాసిక్ సర్జన్, డాక్టర్ దామోదర్ రెడ్డి అనస్థీషియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. ఇలాంటి చిన్న పిల్లల గుండె సమస్యలతో పాటు పెద్దవారి వరకు ఎటువంటి గుండె సమస్యలకైనా పూర్తి స్థాయి వైద్య చికిత్సలు ఇప్పుడు రెనే హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని, ఉత్తర తెలంగాణ ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవి మల్లారెడ్డి, హాస్పిటల్ నాన్ కినికల్ డైరెక్టర్ అరవింద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# లేక్ పోలీస్ హోంగార్డు నగదు రివార్డు అందజేసిన పోలీస్ కమీషనర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దిగువ మానేరు జలాశయం(ఎల్ఎండి)లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వివాహిత(28) ఆమెకు చెందిన ముగ్గురు మైనర్ పిల్లలను రక్షించిన లేక్ పోలీస్ హోంగార్డ్ ఆంజనేయులకు సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు నగదు రివార్డును అందజేశారు. ఈనెల 4న మానేరు డ్యాం వద్ద నీటిలోకి దూకి ఆత్యహత్యాయాత్నానికి ప్రయత్నించిన వివాహిత ముగ్గురు పిల్లలను ఆర్ఎస్ఐ సురేష్ సహకారంతో హోంగార్డ్ ఆంజనేయులు రక్షించిన విషయం విధితమే. లేక్ పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలు**

**- వామపక్ష విద్యార్థి సంఘాలు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** స్థానిక తెలంగాణ చౌక్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీ అరికట్టాలని, ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డ్‌లతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోయిందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విద్యారంగాన్ని విస్మరిస్తున్నా కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 12న నిర్వహించే పాఠశాలల, జూనియర్ కళాశాలల బంద్‌ని విజయవంతం చేయాలని, ఈ బంద్ విజయవంతానికి విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, పిడిఎస్‌యు అధ్యక్షులు రత్నం రమేష్, రాణా ప్రతాప్, కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరావు వెంకటేష్, ఏఐఎస్‌బి రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్, తదితర వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# కరీంనగర్ వార్త

## డబుల్ బెడ్ రూమ్ ఇవ్వండి .. లేదా గద్దె దిగండి

**- పోల్సాని సుగుణాకర్ రావు**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** 2014 ఎన్నికలలో ఇల్లు లేని వారి అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ హామీని విస్మరించడాన్ని నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ ముందు డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి కన్వీనర్, బీజేపీ జాతీయ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ పొందటం అనేది ఇల్లు లేని వారి హక్కు అని, కేసీఆర్ లేదా బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం కాదని చెప్పారు. 2014లో ఇచ్చిన హామీని అమలు పరచమని నేడు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ఇల్లు లేని పేదల గొంతు చప్పుడు అని, వారి బాధని, కష్టాన్ని, వేదను వెళ్ళబుచుకోవడానికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అడ్డుకునే బధులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించవచ్చు కదా అని వారిని ప్రశ్నించారు. పోలీసులు కూడా అనుమతిని ఇవ్వకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా నిరసించాచరు. డబుల్ బెడ్ రూమ్ సాధించేవరకు పోరాట సమితి విశ్రమించబోదని, కేసీఆర్ తక్షణమే ఇల్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పదవి కోల్పోక తప్పదని హెచ్చరించారు. మహాధర్నా తదనంతరం పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయంలోని చొచ్చుకుపోయే ప్రయత్నం చేయగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కలెక్టర్ వద్ద తమ గోడును విన్నవించుకోవడానికి ఇల్లు లేని వారు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి డిమాండ్ మేరకు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కలెక్టర్ కార్యాలయ గేటు ముందుకుఇ వచ్చి దరఖాస్తుదారుల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కన్నబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్; బేతి మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భాషవేణి మల్లేశం, దుర్గం మారుతి, అమర్నాథ్, గడ్డం నాగరాజు, మొలుగురి కిషోర్, కల్లపెల్లి అశోక్, సోన్నాకుల శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్, కామారపు నరహరస్వామి, నగునూరి శంకర్, ఇంద్రారెడ్డి, పొన్నగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ శ్రీనివాసచారి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంధాలయంలో నూతనంగా స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న గ్రంధాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ శ్రీనివాస చారి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంధాలయాన్ని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ శ్రీనివాసాచారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత భోజనం అందిస్తూ, 24 గంటలు గ్రంధాలయాన్ని నడిపిస్తున్న కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా జిల్లా కేంద్ర గ్రంధాలయంలో నూతనంగా నిర్మించిన తాత్కాలిక కేంద్ర గ్రంధాలయ భవనాన్ని పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే స్మార్ట్ సిటీ గ్రంధాలయ భవనాన్ని గురించి అన్ని విషయాలను అడిగి తెలుసుకుని త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, కార్యదర్శి ఏ.సరిత, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా కార్యదర్శి

*నల్లగొండటౌన్ జూలై 10 ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జెఏసి ఆధ ్వర్యంలో నల్లగొండ ఎంపిడివో కార్యాలయం ముందు నిర్వహించిన 5వరోజు సమ్మెలో గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ఐద్వా జిల్లా కార ్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల 5వ రోజు సమ్మెలోకార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయితీలలో అత్యధికులు పేదలు, అణగారిన వర్గాలవారేపని చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపైన ప్రభుత్వం చిన్నచూపు చూసు ్తందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి గ్రామపంచాయితీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేసు ్తంటే ప్రభుత్వాలు కార్మికులతోవెట్టి చాకిరి చేయించుకుంటున్నాయన్నారు. దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అన్ని రకాల పనులు నిర్వహించరు కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రూ.8,500లు వేతనం తీసుకుంటున్న గ్రామపంచాయితీ కార్మికులు అనేకరకాల పనులు చేయమని చెప్పడం విడ్డూరం అన్నారు. రూ.8500లతో కుటుంబాలు నడవలేవని ప్రభుత్వం ఆలో చించి గ్రామపంచాయితీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలనా ్నరు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు, ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి బుతం అరుణకుమారి, జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శిపోతెపాక వినోద్‌కుమార్, యూనియన్ మండల, అధ్యక్ష, కార్యదర్శులు కాశీమల్ల రాములు, పోలె సత్యనారాయణ, చింతకింది భద్రయ్య, వడ్డెగాని యాదయ్య, ఈరిగి ఎల్లేష్, బక్కతోళ ్ల రేణుక, పోలె నాగవాణి, దున్న అనిల్‌కుమార్, పొట్టపంగి సైదులు, వాణి, కళావతి, నరేష్, శ్రీకాంత్, శ్రీశైలం, నాగయ్య, లింగమ్మ, జయరాములు, సమీనా, మారేష్, సుధాకర్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

## బ్లాక్‌డే పాటించిన అంగన్వాడిలు - కలెక్టరేట్ ముందు మహాధర్నా

*నల్లగొండటౌన్ జూలై 10 ప్రభాతవార్త*



ఐసిడిఎస్ రక్షణ కోసం అంగన్వాడి ఉద్యోగులకు ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనంరూ.26వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీ ంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని సోమవారం అంగన్వాడి ఉద్యోగులు నల్ల చీరెలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో నిరసన వ్యక్తం చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొద్దిగా పెంచిన రూ.1500లు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. ఐసిడిఎస్ 40శాతం బడ్జెట్ తగ్గించి సంక్షేమం నిర్లక్ష్యం చే సు ్తందని ఆరోపించారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాడ్యుటికి అర్హులని తెలియజేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017నుండి అంగన్వాడిలకు టిఏడిఏలుచెల్లించడం లేదని 2018 సంవత్సరం కేం ద్రం పెంచిన వేతనాలు పెంచలేదన్నారు. నల్లగొండ జిల్లాలో ఐసిడిఎస్‌అధికారులు అంగన్వాడిలను ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్టు ్ల పెరిగినప్పటికీ ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంగన్వాడిలు చాలా మంది రిటైర్‌మెంట్ అవుతున్నా వారికి పెన్షన్ రూ.6వేలు చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.5లక్షలు, ఆయాకు రూ.3లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌జిల్లా అధ్యక్షురాలు పొడిచెట్టి నాగమణి, ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంగన్వాడిలు అనరు ్హలని ప్రభుత్వాలు ప్రకటించడం సరైంది కాదన్నారు. అర్హత కలిగిన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టారని వారన్నారు. తమ జీతాలనుండి అంగన్వాడి సెంటర్లకు డబ్బులు ఖర్చు పెట్టి ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లాల్సి వస్తుందనివారన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్ట ర్ వినయ్ కృష్ణారెడ్డికి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిలకు వినతిపత్రం అందజేశారు. ఈ మహాధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఎ.మణెమ్మ, పరిపూర్ణ, సుభాషిని, వి.లక్ష్మి, ఎం.ప్రమీల, సూర్యకళ, స్వరాజ్యం, ప్రకృతాంబ, ప్రమీల, చం ద్రమ ్మ, గౌరమ్మ, లూర్థుమేరి, అరుణ, ఎల్లమ్మ, సంధ్య, యాదమ్మ, నాగమణి, లలిత, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ 1995 -1996 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

భావితరానికి విద్యార్థులు ఆదర్శంగా నిలిచినప్పుడు సమ సమాజం ఎల్లప్పుడు అభివృద్ధి బాటలో నడుస్తుందని 1995 -1996 యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995 -1996 సంవత్సరం పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు తమకు విద్యాభోదన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాల, శాలువాతో మెమోంటోలతో సన్మానం చేశారు. ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తమకు విద్య చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని, వారి యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ప్రద్యులను చేసిన ఉపాధ్యాయులు అనంతరం మిత్రులు బృందం నుండి ఉపాధ్యాయ బృందం నుండి అకాల మరణం చెందిన ఉపాధ్యాయుల, విద్యార్థులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు శాస్త్రి, సుడుగు నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, విద్యావతి, కృష్ణశేణి, మోహనాచార్యులు, పాషా, సత్తయ్య, వెంకటాచార్యులు, రవీందర్, బారతమ్మ, ఉపాధ్యాయులతో పాటు 1995 -96 సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## యాదగిరిగుట్టలో సొంతగూటికి చేరుకున్న కౌన్సిలర్‌లు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మభ్య పెట్టి ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను తప్పుదోవ పట్టించి వారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చిన యాదగిరిగుట్టకు కౌన్సిలర్‌లు ఆదివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీర్ల ఐలయ్య సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మున్సిపల్ ఐదవ వార్డు కౌన్సిలర్ వాణి భరత్‌గౌడ్, యాదగిరిగుట్ట పట్టణంలోని 100 మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికలలో యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీల కౌన్సిలర్లును మున్సిపల్ చైర్మన్‌లను, ఆలేరు ఎమ్మెల్యేలను అన్ని మండలాల ఎంపీటీసీలను, సర్పంచ్‌లను ఎంపీపీలను, జడ్పీటీసీలను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరునియోజకవర్గంలో అన్ని మండలాలలో ఇంకా ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజల ఓట్లతో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్‌లను మభ్యపెట్టి చైర్మన్ పదవి ఇస్తామని, నిధులు ఇస్తామని చెప్పి ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో నిధులు కోసం మాట్లాడాలని తీసుకుని వెళ్లి కండువా కప్పించడం జరిగిందని, మభ్యపెట్టి పార్టీలో జాయిన్ చేసుకుంటే వారు అక్కడ ఉండలేక తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరునియోజకవర్గంలో డబ్బులతో మా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కొనాలని చూస్తే నాయకులు, కార్యకర్తలు, మీరు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో సైనికులై కదులుతారని ఇలాంటి ప్రలోభాలను మానుకోవాలని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ విలువలను దిగజార్చి ఈ బూటకపు చేరికలను మానుకోవాలని బీర్ల ఐలయ్య మండిపడ్డారు. 5వ వార్డు కౌన్సిలర్ వాణిభరత్ మాట్లాడుతూ ..యాదగిరిగుట్టలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి చైర్మన్ అయ్యే అవకాశం ఉన్న సందర్భంలో ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ అఫీషియా ఓట్లతో ఛీటింగ్ చేసి చైర్మన్ పదవిని గెలుచుకున్నారని వాణి అన్నారు. ఆ తరువాత మున్సిపాలిటీకి నిధులు ఇస్తామని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిల్‌ని సరిగ్గా నడపడం లేదని, మీరు టీఆర్ఎస్ పార్టీలోకి వస్తే చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి కేటీఆర్ వద్దకు తీసుకువెళ్ళి మాట్లాడి మా అనుమతి లేకుండా పార్టీ కండువా కప్పడం జరిగిందన్నారు. ఆ పార్టీలో వెళ్ళినప్పటి నుండి మాకు కనీస మర్యాద లేకుండా చేశారన్నారు. మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని పార్టీలో జాయిన్ అయిన తరువాత అక్కడవాళ్ళు పెట్టే ఇబ్బందులు చూసి ఆత్మహత్య చేసుకోబోయమని అన్నారు. నన్ను గెలిపించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీతోనే జీవతకాలం ఉంటానని వాణి భరత్‌గౌడ్ అన్నారు.

# ఒక్కరోజు గైర్హాజరయితే రూ.300 పెనాల్టీని రద్దు చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 డివిజన్‌లో కాంట్రాక్టు కార్మికులు ఒక్క రోజు గైర్హాజరు అయితే విధించే 300 రూపాయల పెనాల్టీని రద్దు చేయాలని ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. పెనాల్టీని రద్దు చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎంకు విజ్ఞప్తి చేస్తూ సోమవారం యూనియన్ నాయకులు సింగరేణి అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ 2 డివిజన్‌లోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఆరోగ్యం బాగా లేకపోయిన, ఇతర పనుల వల్ల ఒక్క రోజు పనికి రాకపోతే వారి వేతనం నుంచి సంబంధిత కాంట్రాక్టర్ 300 రూపాయలు రికవరీ చేస్తున్నారని, ఇది యాజమాన్యం తీసుకొన్న నిర్ణయం వల్ల ఇక్కడి కాంట్రాక్టర్లు దాన్ని అమలు చేస్తున్నారని, దీని వల్ల కాంట్రాక్టు కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ పెనాల్టీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో యూనియన్ నాయకులు వి.రాజనర్సు, ఈ.గట్టయ్య, డి.బుచ్చమ్మ, కుందారపు శారద, బండ పద్మ, జె.నిర్మల, వేముల రమేష్, కాసిపేట రాజేశ్వరీ, రామగిరి మధునమ్మ, దేశాయ్ నాయక్ తదితరులున్నారు.

## ఘనంగా కెకె మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లాలోని నేరెళ్ల నియోజక వర్గంలో గడపగడపకు తెలంగాన వాదాన్ని చాటిన గొప్ప వ్యక్తి కేకే అని అన్నారు. పదవీ ఉన్నా లేకపోయినా ప్రజాసేవలో ఉంటూ నిరుపేదలకు అండగా నిలిచిన నేత కెకె మహేందర్ రెడ్డి అని, ఆయన జన్మదినోత్సవం పార్టీ శ్రేణులకు పండుగ రోజని, టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరిపారు. వారు ఇలాగే ఆయురారోగ్యాలతో ఉండాలంటూ, ఇలాగే ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోండం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, ముస్తాబాద్ ఎంపిటిసిలు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక స్వేచ్ఛ, రాజు, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను, గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నడిమెల బాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్, నరేష్, పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి విజయ్ రెడ్డి, మెరుగు శివ గౌడ్, తాడేపు శ్రీనివాస్, దికొండ దశరథం, సావన్, వంశీ, రాజేందర్, బన్నీ, సందీప్, ప్రవీణ్, నారోజు భాను, యశ్వంత్, కల్యాణ్, ప్రశాంత్, మధు, కార్తీక్, వంశీ, మారుతి, తరుణ్, నవీన్, చరణ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

పెగడపల్లి – ప్రభాతవార్త :



ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు కోరుకంటి రాజేశ్వర్ రావు, తోట మోహన్ రెడ్డి, ఇరుగరాల ఆనందం, తిర్మని నర్సింహారెడ్డి, కుంటాల శ్రీనివాస్, రంగు ప్రభాకర్ గౌడ్, కుంటాల రాములు, తడగొండ సురేష్, బండి సతీష్, తీగల వేణు, ద్రోణాచారి, రఘుపతి, సునీల్, రాములు, నర్సయ్య, రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

పెగడపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ బోనాలకు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపులో డప్పు కళాకారులతో డప్పు వాయించి ఉత్సావాన్ని నింపారు. ఆయన వెంట నాయకులు అయితరవేని కొమురయ్య, అశోక్ రెడ్డి, గంగాధర్, లక్ష్మీనారయణ, రమేష్ గౌడ్, వెంకటేష్, మ్యాకల మల్లయ్య, బొమ్మగాని రాజయ్య, నిచ్చిత్, గంగ ప్రసాద్, భాస్కర్, సాగర్, వంశీ, గణేష్, ఐలవేని శంకరయ్య, తోడెటి తిరుపతి, మాల అంజయ్య, అనీల్, గర్వంద వెంకటేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

గంభీరావుపేట, ప్రభాతవార్త:




పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ సందాయంలోని డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33 శాతం అడవులు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు విధిగా 10 మొక్కలు పెంచి పచ్చదనాన్ని కాపాడాలని కోరారు. అధ్యాపకులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ శ్రీవల్లి. అధ్యాపకులు కృష్ణమూర్తి, ధర్మపురి, వాణి, మనోహర్, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, బిక్షమయ్య, ఆదివిష్ణు, కృష్ణప్రసాద్, విజయ్, మహేష్, రాజేష్, శైలజ, శిరిష, ఉమారాణి, భాగ్యలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ రామగుండం క్రమశిక్షణ కమిటీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గం క్రమశిక్షణ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. సంఘం అధ్యక్షులు పిటి.స్వామి మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలోని బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి నష్టం కలిగిస్తే క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై ఏ స్థాయి నాయకుడైనా చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ సభ్యులు నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్ గౌడ్, ఆముల నారాయణ, ఎర్రం స్వామి తదితరులున్నారు.

## గోదావరిఖనిగా నామకరణం చేసిన మహనీయుడు గీట్ల

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ పారిశ్రామిక ప్రాంతానికి గోదావరిఖనిగా నామకరణం చేసిన మహనీయుడు గీట్ల జనార్ధన్ రెడ్డి అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జనార్ధన్ రెడ్డి 85వ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతానికి గీట్ల జనార్ధన్ రెడ్డి ఎంతో సేవ చేశారని, జనార్ధన్ రెడ్డి ఆశించిన విధంగానే రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆముల నారాయణ, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, లైశెట్టి రాజయ్య, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

## సమాజ సేవ ప్రతీ ఒక్కరి బాధ్యత

గోదావరిఖని, ప్రభాతవార్త.



సమాజ సేవ ప్రతీ ఒక్కరి బాధ్యతని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక శారదా నగర్ ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ ద్వారా అంబేద్కర్ నగర్, చంద్రబాబు నాయుడు కాలనీ, శాంతినగర్, సప్తగిరికాలనీకి చెందిన 100 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులను, పుస్తకాలను ఎమ్మెల్యే అందించారు. సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న జ్యోతి గాంధీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దయానంద్ గాంధీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవితా సరోజిని, కో ఆప్షన్ సభ్యులు తానిపర్తి విజయలక్ష్మి, వంగ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మివాణి, సునీత, సంతోష రెడ్డి, ముద్దసాని సంధ్యారెడ్డి, లక్ష్మణ్, జాకబ్, బక్కం శ్రీనివాస్, దామెర శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాల్ రావు, పీచర శ్రీనివాస్, సాగి సంతోష్ రావు, నీలం బిక్షపతి, ముక్కెర రాజేశం తదితరులటున్నారు.

# ఆత్మ బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ దగా పడింది

- విద్య ఉద్యోగాలలో అవినీతి
- సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం
- దళితబందు పెద్ద మోసం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

గంగాధర ప్రభాతవార్త:

ఆత్మ బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాను ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు ఆత్మ వంచన చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని ఓ ఫంక్షన్హాల్లో టిపిసిసి అధికార ప్రతినిధి మేడపల్లి సత్యం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరికల సందర్భంగా సోమవారం మాట్లాడారు. తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు తమ ఆత్మ బలిదానాలు చేసి సాధించుకున్న కనీసం ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా దగా చేశారన్నారు. విద్యను అమ్మకానికి పెట్టారన్నారు. ఉద్యమానికి తూట్లు పొడిచారని అన్నారు. సాగు నీరు అందిస్తామని చెప్పిన కెసిఆర్ సాగునీరు అందించడంలో మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి హయంలోనే సాగునీటి కోసం మొదట పెట్టిన పనులను వాటిని మాత్రమే చేసి తానే పూర్తి చేసినట్లు గొప్పలు చెబుతున్నారని అన్నారు. దళిత బందుతో దళితులను నయవంచన చేస్తున్నారని నిరుద్యోగ దళితులకు ఒక్కరికి కూడా దళితబందు ఇవ్వలేదని అన్నారు.



దళిత ఎమ్మెల్యేలు కనీసం దీనిపై స్పందించడం లేదన్నారు. సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే ఫెయిల య్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కాంగ్రెస్ మండల అద్యక్షులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అపర భగీరథుడు ముఖ్యమంత్రి కెసిఆర్

### -చొప్పదండిశాసనసభ్యులు సుంకె రవిశంకర్

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందించిన అపరభగీరథుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లి చెరువు మత్తడి వద్ద కాళేశ్వరం జలాలు మత్తడి దుంకుతుండగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొలాల వద్దకు వెల్లి కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు ఆలస్యమైన నేపథ్యంలో ఎస్సారెస్పీ లోకి రివర్స్ పంపింగ్ జరగడం దేశంలోని మొదటిసారి అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన విధానంతో రివర్స్ పంపింగ్ చేపట్టారని అన్నారు. కూలీలతో వరినాట్లు వేసి అందరిని అనందపరిచారు. ఈ కార్యక్రమంలో బూర్గుపల్లి సర్పంచ్ సాగి రమ్య, మహిపాల్, తదితరులు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు ఐఎఫ్టియు మద్దతు

రాజాపేట ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది 5వ రోజు సోమవారం సమ్మెలో భాగంగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ సంఘీభావం తెలిపారు. ఈయనతోపాటు కాకళ్ల కనకయ్య, కొలంపాక బాలయ్య, మేక ఉపేందర్, గ్రామపంచాయతీ కమిటీ సిబ్బంది వేముల హేమలత, మడోత్ వసంత పెద్దోళ్ల వరలక్ష్మి, ఎడ్ల రాము, ఎడ్ల లక్ష్మణ్, మాచర్ల రాజయ్య, కోయ కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొండెరెడ్డి చెర్వు పిట్టల జయరాములు మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మెకు మద్దతుగా బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ జిల్లా అధ్యక్షురాలు కొమ్ము సరిత, మహిళ అధ్యక్షులు శిరీష, వెంకటాపురం అశోక్ సెక్టార్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:

ధర్మపురి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన రజిత అనే మహిళ ప్రసూతి నిమిత్తం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా ఆమెకు వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా ఉన్నదని చెప్పడంతో సదరు మహిళా కుటుంబీకులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూలం రామాజంనేయులు ను సంప్రదించారు. దీంతో ఆయన మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన భూదారపు రమేష్ అనే యువకుడికి రక్తదానం సహాయం చేయాలని కోరగానే సదరు యువకుడు సోమవారం జగిత్యాలలోని ఆసుపత్రికి వెళ్ళి మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నాడని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాజంనేయులు తెలిపారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల ర్యాలీ

*ఆత్మకూర్ఎస్, జులై 10, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో పారిశుద్ధ్య వారోత్స వాల ర్యాలీ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగు మనీషా మాట్లాడుతూ సిజనల్ వ్యాదులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు తగిన ఏర్పాట్లు చేస్తామని సీజనల్ వ్యాదుల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఉపేందర్, ఏఎన్ఎం సల్వాది నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎండి షఫీ, అంగన్వాడి టీచర్స్ సరస్వతి, మంగతాయి, ఆశ వర్కర్ డి. అనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జూలై 12న బంద్

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంపై చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 12న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బందును విజయవంతం చేయాలని కోరారు. సోమవారం సంఘ నాయకులు బెజాడి కుమార్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని, జతల యూనిఫామ్స్ అందించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మన ఊరు-మన బడి/ బస్తీ పథకాన్ని అన్ని స్కూల్లకు వర్తింపజేయాలని, పెండింగ్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలలో ఇష్టా రాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని, ప్రభుత్వం పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, ప్రతి మారుమూల పల్లెకు ఆర్టీసీ బస్సులు నడపాలని తెలిపారు.

చొప్పదండి వార్త

## కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్గా సుధాకర్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



నూతన తహసీల్దార్గా బిట్ల సుధాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అనుపమరావు బదిలీపై పెద్దపల్లి ఆర్డీవో ఆఫీస్కి వెళ్లారు. పెద్దపల్లి ఆర్డిఓ ఆఫీస్ నుంచి తహసీల్దార్ బిట్ల సుధాకర్ కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించారు.నూతన తహసీల్దార్ను పలువురు ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు.

## కొనసాగుతున్న జీపీ ఉద్యోగ,కార్మికు సమ్మె

ఎలిగేడు,ప్రభాతవార్త :



జీపీ,ఉద్యోగ కార్మికెఉల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ పిలుపు మేరకు ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ ఉద్యోగ,కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 5వ రోజుకు చేరింది. తమ సమస్యతను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ ఉద్యోగ,కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య,తీట్ల శ్రీనివాస్,కవ్వంపల్లి దేవయ్య,కవ్వంపల్లి ఓదెలు,ఇరుగురాల నర్స య్య,శ్రీనివాస్, మొగిలి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థి గ్రంథాలయ,నోట్బుక్స్ వితరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి,సాఫ్ట్వేర్ ఇంజనీర్ పడాల రామానుజన్ సోమవారం గ్రామ ప్రాథమిక పాఠవాలకు కథలు,నీతి,పజిల్స్,పౌరాణికంకు సంబంధించిన గ్రంథాలయ పుస్తకాలు,పాఠశాల విద్యార్థులకు నోట్బుక్లు,పెన్నులు,పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా వచ్చే విద్యార్థులు పేదరికంతో బాధపడినను,అనుకున్నది సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని,ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గోపు వెంకట్రెడ్డి,ఉపాధ్యాయులు చంద్రశేఖర్,శ్రీశైలం శ్రీకాంత్,వెంుండయ్య,రేణుక,రవీందర్రావు,సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# హుజురాబాద్ లో త్రిముఖ పోటీ....!!!!

-- హుజురాబాద్ లో గెలుపు అంత ఈజీ కాదు

-- సర్వేలకు అంతు చిక్కని ఓటర్ నాడి

-- ఓటర్లను ఆకర్శించే పనిలో నిమగ్నమైన నాయకులు....!!!








జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ అనివార్యమైంది. హుజురాబాద్ లో గెలవడం అంత ఈజీ కాదు. నువ్వా నేనా ఉన్నట్టుగా ఉంది. సర్వేలకు సైతం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల నాడీ అంతుచిక్కడం లేదు. రాష్ట్రంలోనే హుజురాబాద్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఉప ఎన్నికల సమయంలో దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా గుర్తింపు వచ్చింది. అధికార బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిజెపి టికెట్ పై హుజురాబాద్ బరిలో నిలిచి బిఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ పై విజయం సాధించారు. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ కేవలం 3000 ఓట్లతో సరిపెట్టుకున్నాడు. ఇదంతా ఒక ఎత్తు అయితే ఉప ఎన్నికల సమయంలో పోటీ బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ కాదు కేవలం ఈటల రాజేందర్ వర్సెస్ సిఎం కేసీఆర్ కు ఇద్దరు ముఖ్య నేతల మధ్య జరిగిన ఎన్నికగా రాష్ట్రమే కాదు దేశం, ప్రపంచం మొత్తం హుజురాబాద్ వైపు చూసింది. తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్ మొత్తం కూడా హుజురాబాద్‌లో బిఆర్ఎస్ సీట్ గెలవాలనే లక్ష్యంతో అహర్నిశలు కష్టపడ్డ ఫలితం దక్కలేదు. ఇప్పటి వరకు హుజురాబాద్ ఓటర్ నాడీ పట్టుకోవడం ఎవరి తరం కావడం లేదు. ఎట్టకేలకు ఈటల రాజేందర్ ఇక్కడ నుండి గెలవడంతో అప్పటి నుండే హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని అధికార పార్టీ మొదటి నుండి నియోజకవర్గంలో చురుకుగా పనిచేస్తున్న పాడి కౌశిక్ రెడ్డిని మరింత ప్రోత్సాహించాలని ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే, విప్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించి జనంలో ఉండు జనంతో ఉండూ అంటూ కేటిఆర్ ఆదేశాలతో నియోజకవర్గాన్ని సుడిగాలిలా తిరుగుతూ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కౌశిక్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి మాతో సన్మానించి చెక్కులను చేతిలో పెట్టి వారి ఆధరాభిమానాన్ని పొందుతున్నాడు. కానీ హుజురాబాద్ ప్రజల నాడి మాత్రం కనిపెట్టలేకపోతున్నట్లు కనబడుతుంది. అంతా తనవారే అనుకుంటున్న సమయంలో అంతర్గాతంగా కృంగిపోతున్న కొంత మంది నాయకులు కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఉంటున్నారా అనేది సందేహం. ఇకపోతే ఈటల రాజేందర్ సంపుకుంటారా.... సాదుకుంటారా అంటూ.... ఉప ఎన్నికల సమయంలో సానుభూతితో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల గుండెల్లో స్ధానం సంపాదించుకుని హుజురాబాద్ ప్రజలు న్యాయం వైపు ఉన్నారని మరోసారి నిరూపించే విధంగా ఈటలను గెలిపించారు. కానీ ఈటల రాజేందర్ గెలిచిన తర్వాత నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని, పరామర్శలు... పలకరింపులతోనే సరిపెడుతున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకుని నేతగా ముద్ర వేసుకున్నారు. అధికార పార్టీ నేతలను ఎదిరించి ఈటల రాజేందర్ ను గెలిపించినందుకు హుజురాబాద్ ప్రజలు అయోమయంలో పడుతున్నారు. నిజానికి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే అదంతా ఈటల రాజేందర్ వళ్ళనే అని ఈ యొక్క నియోజకవర్గ ప్రజల ఉద్ధేశ్యం కానీ ఉప ఎన్నికల్లో గెలచిన తర్వాత నియోజకవర్గంలో ఈటల రాజేందర్ పరిస్ధితి దారుణంగా తయారయింది. కనీసం బిజెపి కార్యకర్తలను సైతం పట్టించుకోవడం లేదని బిజెపి కార్యకర్తలు బహిరంగంగానే వాపోతున్నారు. దీనికి కారణం ఈటల రాజేందర్ కు రాష్ట్ర కమిటి ముఖ్య బాధ్యతలు తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం దానితో పూర్తి సమయం హుజురాబాద్‌లో కేటాయించకపోవడం కూడా ఒక కారణమని స్ధానిక ప్రజలు అనుకుంటున్నారు. ఇకపోతే బల్మూరి వెంకట్ ఉప ఎన్నికల సమయంలో మూడో స్ధానంలో ఉన్నప్పటికి ఇప్పుడు హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాపకింద నీరుల విస్తరించిపోయి కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని పెంచుకుంటుంది. ఉప ఎన్నికల్లో ఓటమి చెందిన కాంగ్రెస్ పార్టీకి నేనున్నానంటూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల కోసం అనుక్షణం ప్రజల మధ్యనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామ గ్రామాన తన సత్తా చాటుతున్నాడు. యువనేత బల్మూరి వెంకట్ కర్ణాటక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్నప్పటికి నియోజకవర్గంలో బల్మూరి వెంకట్ మాత్రం తన సత్తా చాటుతున్నాడు. వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం గెలుపు ఏ పార్టీకి సునాయాసం కాదు. ఎవరు గెలిచిన స్వల్ప మెజార్టీ దక్కుతుంది. ఎన్నికలకు ఇంకా ఆరు నెలల సమయం ఉండడంతో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారుతున్నాయి. ఇంత జరిగినా హుజురాబాద్ నియోజకవర్గం ఓటరు నాడి తెలుసుకోవడం ఏ పార్టీకైనా కష్టతరమే. ఏది ఏమైనా చివరకు స్వచ్ఛమైన నాయకుడిని మాత్రం హుజురాబాద్ నియోజకవర్గం జనాన్ని చూసి నా బలం అనుకునే నాయకులకు హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## బీజేపీ మతోన్మాద విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను హరిస్తున్న బీజేపీ మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరు ఐక్యంగా ప్రతిఘటించాలని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక కులం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగోడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని మను ధర్మశాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, దళితులు ప్రతిఒక్కరు తీవ్రగా ప్రతిఘటించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ల ప్రకారం ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తిచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని ప్రవేట్ పరం చేస్తున్న బీజేపీ విధానాలు దళితుల సమాజికన్యాయానికి పూర్తి వ్యతీరేకంగా ఉందన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఇంటి స్ధలం ఉన్నవారికి సొంత ఇల్లు నిర్మించుకోవడానికి 5లక్షలు రుణం ఇవ్వాలని. అదేవిధంగా దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పోరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, పిట్ల రఘు, లక్కం బాబు, రాకేష్, ఎగదండి రాజేందర్, నాందెడ్ అనిల్ కుమార్, నర్సింలు, మనోజ్‌కుమార్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్రంలో వెనుకబడిన ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి వెంటనే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని మల్యాల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరారు. సోమవారం మల్యాల నుండి తహశీల్ధార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్ధార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్యవైశ్యులలో ధనికులతో పాటు పేదవారు కూడా ఉన్నారని, ఆర్ధికంగా వెనుకబడిపోయిన ఆర్యవైశ్యులను ఆదుకోని, సంక్షేమ పథకాలలో లబ్ధిచేకూర్చి ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే ఎన్నోసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్ళడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బట్టు పవన్, నాయకులు ముత్యం శ్రీనివాస్, బట్టు విజయ్, పోచమల్ల ప్రవీణ్, సుర మహేష్, కొంజర్ల శంకరయ్య, గందె కోటేశ్వర్, గాదే సురేష్, ప్రభాకర్, జగన్, ముత్యపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెకె జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో కెకె జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాపగారి రాజుగౌడ్, లచ్చయ్య, యాదుల్లా, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు నోట్ పుస్తకాలు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని విద్యార్ధులకు సోమవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. హాపీ వేస్ స్వచ్ఛంద సంస్ధ వ్యవస్ధాపకుడు అక్కపల్లి నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో పటువురి విద్యార్ధులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అక్కపల్లి సరళ రాజనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజనర్సు, గురుస్వామి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, విద్యాకమిటి చైర్మన్ శ్రీధర్, కమిటీ సభ్యులు యాదుల్లా, ఉపాధ్యాయులు ఎల్లయ్య, సతీష్, బీజేపీకి చెందిన రాజులతో పాటు హ్యాపీవేస్ స్వంచ్ఛంద సంస్ధ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న జమ్మికుంట ఆటో డ్రైవర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో ఆటో డ్రైవర్ వృత్తితో జీవనోపాధీ గడుపుతున్న మారేపల్లి చిట్టిబాబు తాను నడుపుతున్న ఆటోలో ఓ వ్యక్తి సెల్‌ఫోన్ మరచి పోయాడు. సెల్ ఫోన్ ను స్ధానిక జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ రాధాకృష్ణ కు అందజేసి తన నిజాయితీ ని చాటుకున్నాడు. జమ్మికుంట దుర్గ కాలనీకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఆటోలో ప్రయాణించి సెల్‌ఫోన్ మరిచి ఇంటికి వెళ్ళాడు. తాను నడిపే ఆటోను తూడుస్తున్న సమయంలో సెల్‌ఫోన్ కనపడింది. వెంటనే ఆటో డ్రైవర్ స్ధానిక జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాధా కిషన్ కి అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. ఈ విషయంపై పలువురు ఆటో డ్రైవర్లు ఆయన నిజాయితీని ప్రశంసించారు.

# బిజెపిలో చేరిన బిఎస్‌పి మాజీ మండలాధ్యక్షుడు

మంథని - ప్రభాతవార్త

మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బిఎస్‌పి మాజీ మండల అద్యక్షుడు బూడిద మల్లేశ్ తన అనుచరులతో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరాడు. ఈ సందర్బంగా పార్టీ కార్యాలయంలో మల్లేశ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మల్లేశ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితుడై పార్టీలో చేరానని అన్నారు. మంథని నియోజకవర్గలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజాసమస్యలను విస్మరించి నిర్లక్ష్యంగా ఉంటున్నారని రాబోయే ఎన్నికల్లో సునీల్‌రెడ్డి గెలుపే ద్యేయంగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ కనీ ్వనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల పార్టీ అద్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, నాయకులు



కొండపాక సత్య ప్రకాశ్,, భోగోజు శ్రీనివాస్, చిదురాల మదూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూరయ్యపల్లి గ్రామ మాల మహానాడు కమిటీ ఎన్నిక

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం సూరయ్యపలి ్ల గ్రామంలో జాతీయ మాలమహానాడు నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు జంజర్ల రాజు ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటీని ఎన్నుకునా ్నరు. నూతన అధ్యక్షునిగా జంజర్ల మల్లేశ్, గౌరవ అధ్యక్షులుగా ఆర్ల వెంకటి, జంజర్ల పోచం ఎన్నికైనారు. గౌరవ సలహదారునిగా జంజర్ల లింగయ్య, ఉపాధ్యక్షులుగా జంజర్ల పెద్దగట్టయ్య, చిన్న గట్టయ్య, ప్రధానకార్యదర్శిగా ఆర్ల లింగయ్య, కార్యదర్శిగా చిన్న మల్లయ్య, సహాయ కార్యదర్శులుగా జంజర్ల శంకర్, ఆర్ల నారాయణ, ప్రచార కార్యదర్శులుగా జంజర్ల రాజేందర్, నారమల్ల విజయ్,కోశాదికారిగా ఆర్ల కార్తిక్, కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల పోచమల్లు,



డివిజన్‌సోషల్‌మీడియా అద్యక్షుడు గొర్రెంకల సురేశ్, ఆర్ల జ్ఞాని, ఎరుకల సురేశ్, రావుల నాగేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## - వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని బాలికల పాఠశాలలో మంచినీటి సమస్య ఉందని పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దృష్టికి తీసుకరావటంలో చైర్మన్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ వవైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మితో ఆయన మాట్లాడి పాఠశాలను పరిశీలించారు. మంచినీటి సమస్య ఎక్కడ ఉందో పరిశీలించటానికి మున్సిపల్ మంచినీటి సరఫరా సిబ్బందిని తీసుకెల్లి పరిశీలించారు. ఈ సందర్బంగా వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ మాట్లాడుతూ బాలికల పాఠశాలో



ఏర్పడ్డ మంచినీటి సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు.

# ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని మంథని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోచమ్మవాడలో జరుగుతున్న మిషన్‌భగీరథ పైపులైన్‌పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కొత్తనీరు వస్తున్న నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశాలు ఉంటాయని వాటి నుండి జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారాన్ని తొలగించుకోవాలన్నారు. అదేవిధంగా



స్వచ్ఛమైన నీటిని తాగాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# మంథనిలో ఘనంగా గీట్ల జనార్దన్‌రెడ్డి జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

రైతునాయకుడు మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్ధన్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం మంథనిలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఉన్న గీట్ల జనార్ధన్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గీట్ల జనార్ధన్‌రెడ్డి రైతుల కోసం అనేక పోరాటాలు చేశాడని రైతుబాంధవునిగా ఆయనకు పేరుందన్నారు. ఆయన ఆశయసాదనకోసం అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంథని వార్త

# పోటి ప్రపంచాన్ని ఎదుర్కునేలా చదవాలి

## - సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్

చొప్పదండి (ప్రభాతవార్త):



నేటి విద్యార్థులు పోటి ప్రపంచాన్ని ఎదుర్కునేలా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కొలిమికుంట సర్పంచ్ తాళ్లపలి సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్ అన్నారు. ఈ మేరకు కొలిమికుంట గ్రామానికి చెందిన తోట కీర్తన, ఎగోళపు ఆశ్విత విద్యార్థులు మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో చదివి ఐఐటి లో ప్రవేశం పొందడంతో గ్రామ పంచాయితి ఆవరణలో వారిని గ్రామ పంచాయితి పాలకవర్గం ఆద్వర్యంలో సన్మానం చేసి అభినందించారు. నేటి నవీన నాగరికతలో నెలదొక్కుకోవాలంటే విద్యారంగంపై అభిరుచిని, ఆసక్తిని పెంచుకుని ఉన్నత ఫలితాలను సాధించే దిశగా పక్కా ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా స్వీట్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, గ్రామ పంచాయితి కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, నాయకులు చొక్కల్ల కనుకయ్య, పోగుల రమేష్, ఏగోలపు రాజు, విఠల్, లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన డిపిఒ

చొప్పదండి (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో చెపట్టిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య స్టేట్ లైజన్ ఆఫీసర్ విజయరావు పలువురు అధికారులు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్య పనులలో లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం కావడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను త్వరిగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, బిఎం రమేష్, వేణు, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శి ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# కారుపాకలపల్లిలో వికలాంగుడి హత్య



**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని తిరుమలాపూర్ అనుబంధ గ్రామమైన కారుపాకలపల్లిలో సోమవారం వ్యక్తి హత్యకు గురైన సంఘటన మండలంలో సంచలనం సృష్టించింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సామంతుల కొమురయ్య (60) చిన్నతనంలోనే పోలియో బారినపడి వివాహం చేసుకోకుండా తల్లి సామంతుల మల్లమ్మతో కలిసి జీవిస్తున్నాడు. రోజులాగే బందువుల ఇంటి వద్ద బోజనం చేసి వచ్చి ఇంటిముందు పడుకున్నాడు. సుమారు రాత్రి 3 గంటల సమయంలో ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి నీలం ఐలయ్య అనేవ్యక్తి తను కొన్న భూమి విషయంలో డబ్బులు కట్టాలని ఒత్తిడి చేస్తున్న విషయంను దృష్టిలో పెట్టుకుని కొమురయ్యను నోరు, ముక్కు మూసి హత్య చేశాడు. హత్య జరుగుతున్న సమయంలో అరుపులు, కేకలు విని తల్లి నిద్ర లేచి చూసే సరికి నిందుతుడు పారిపోయాడు. మృతుడి తమ్ముడు సామంతుల శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. అంజయ్య తెలిపారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సౌకర్యంగా ఉండేలా గ్రామ పంచాయితీ నిర్మాణం చెపట్టాలి



**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని గోపాల్‌రావుపేట నూతన గ్రామ పంచాయితి ప్రజలందరికి అందుబాటులో సౌకర్యంగా ఉండేవిధంగా నిర్మాణం చేయాలని కోరుతూ సోమవారం వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కలిసి జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ కర్రసత్యప్రసన్న వార్డు సభ్యుల అభిప్రాయలను పరిగణనలోనికి తీసుకోకుండా పాత స్థలంలోనే నిర్మాణం చేయడం సమంజసం కాదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను మండల అభివృద్ది అధికారి బాస్కర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాళ్లపల్లి కళ్యాణి, పల్లపు కవిత, దాసరి శ్యామల, అలువాల శంకర్, చుక్క మల్లేశం, సిపెల్లి వెంకటేష్, నేరేళ్ల తిరుపతి, ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ ఏడవెల్లి నరేందర్ రెడ్డి, కొండగట్టు దేవస్థాన ట్రస్టు సభ్యులు దాసరి రాజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొలిపాక మల్లేశం, అలువాల విష్ణు పుదూరి మల్లేశం, జాలి సురేందర్ రెడ్డి, పైండ్ల శ్రీనివాస్, కొలిపాక కమలాకర్, రేణిగుంట రాజు, కల్లెం గంగారం, శేఖర్, మ్యాక సాయికుమార్, ఆంజనేయులు, పల్లపు చిరంజీవి, తాళ్లపల్లి శ్రీనివాస్, దాసరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజులుగా పంచాయితీ కార్మికుల సమ్మె...



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమాలాపూర్ మండలాల పరిధిలోని 107 గ్రామ పంచాయితీలలో నిత్యం పారిశుద్యం పనులు నిర్వహించే పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన అపరిశుకృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న అటు ప్రభుత వ్ం నుండి, ఇటు జిల్లా పంచాయితీ శాఖ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో కమాలాపూర్ మండల కేంద్రంలో సోమవారం పంచాయితీ కార్మికులు అర్ధనగ్న, మొకాళ్లపై కూర్చోని ప్రభుత్వం, అధికారుల వైఖరిపై నిరసన వ్యక్తం చేసారు. అదే విధంగా నియోజకవర్గంలోని గ్రామ పంచాయితీలలో కార్మికులు సమ్మెను యధావిధాగా కొనసాగిస్తున్నారు. పంచాయితీ వర్కర్స్ సంఘం నాయకులు ఇసంపెల్లి ఐలయ్య, మాట్ల భాస్కర్, అరుణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ కార్మికులను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని, గతంలో పలుమార్లు సమ్మె నోటీసులు ఇచ్చి మ్మెలు చేసినప్పుడు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న ప్రభుత్వం ఈరోజు వరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. పంచాయితీలలో కార్మికులు పూర్తి స్థాయిలో సమ్మె చేస్తే గ్రామాలు కంపు వాసనతో అపరిశుభ్రంగా మారుతాయన్న విషయం ప్రభుత్వానికి తెలియదా.. ? అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎన్నో రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సమస్యలు పరిష్కరించిన ప్రభుత్వం పంచాయితీ కార్మికులను చిన్నచూపు చూడవద్దని మానవతదృకృథంతో ఈ చిన్న ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికుల సంఘాల నేతలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ఉన్నత విద్యకు చేయూత

**నేరేడుచర్లరూరల్ జూలై 10 ప్రభాతవార్త**

పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆర్థిక స్తోమత లేక కళాశాల విద్యను అభ్యసించలేని పేద విద్యార్థిని నేరేడుచర్ల మండలం దిర్శించర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం ఆర్థిక సహాయం అందజేసి కళాశాల విద్యను అభ్యసించడానికి చేయూతనిచ్చారు. దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి విద్య నభ్యసించిన జొన్నలగడ్డ పూజిత మంచి జిపిఏతో ఉత్తీర్ణత సాధించి పేదరికం వల్ల కాలేజీలో చేరలేక తగిన ఆర్థికప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి విద్యార్థినికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు రూ.2వేలు, దిర్శించర్ల గ్రామస్థుడు బుద్ది సైదులు రూ.3వేలను సోమవారం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ కష్టపడి చదివే పేద విద్యార్థులకు దాతల తోడ్పాటు తప్పనిసరి ఉంటుందని, ఈ ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని కోరారు. పేదరికం చదువుకు ఆటంకం కాకూడదని విద్యార్థులకు చేయూతనందిస్తున్న నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ద్వారా తగిన సహాయం అందజేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎంసి సభ్యుడు కుంటిగొర్ల సైదులు, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎన్.కోటిరెడ్డి, బి.శంకర్, బి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అర్హులైన రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోండి

### --మండల వ్యవసాయ అధికారి రజిత

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

అర్హు లైన రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రజిత ఒక ప్రకటన ద్వార తెలిపారు. జూన్ 18 లోపు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోదలచిన వారు పట్టాదారు పాసుపుస్తకం, పట్టాదారు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డులను రైతు భీమాఫామ్‌కు జతచేసి ఆగస్టు 5 లోపు వారి వారి క్లస్టర్ పరిధిలో గల ఏఇవోలకు గాని, మండలంలో గల వ్యవసాయ కార్యాలయంలో గాని అందించగలరని కోరుచున్నారు.

## నూతన సిఐ, ఎస్ఐ ని కలిసిన మండల బిఆర్ఎస్ నాయకులు

**వీణవంక, ప్రభాత వార్త:**

సాధరణ బదిలీలో భాగంగా సిఐ కోరే కిషోర్, ఎస్ఐ ఆసీఫ్ లను జమ్మికుంటలో వీణవంక సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సర్పంచులు గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, పంజాల అనూష సతీష్ గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో సుమారు 40 మంది పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులతో సహా పలు వస్తువులు పారుపల్లి సత్య శేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ సౌజన్య తిరుపతి రెడ్డి, ఎంఈవో విడపు శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడులు ఎంతో చక్కదిద్దిన..... విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు స్కూళ్ళకు మొగ్గుచూపుతున్నారని, అందుచేత అధ్యాపకులు విద్యార్థులకు సరైనా వసతులతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపియాలని వారన్నారు. ఈ కార్యక్రమం జాన్ డీర్ కంపెనీ సిబ్బంది ద్వారా చేయడం జరిగిందని, వారి సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినంచారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరిత, నాగిరెడ్డి, సంపత్ రెడ్డి, సిహెచ్ సరిత, తిరుపతి, విష్ణువర్ధన్, శ్రావణ్ కుమార్, చింతల నరసింహా రెడ్డి, చంద్రారెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తిదారులకు చేయూతనిచ్చేందుకే కెసిఆర్ రూ.లక్ష ఆర్థిక సహాయం

### తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

**మునగాల జూలై 10 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనిక ఆలోచనలతో బిసీలకు, ఎంబిసిలకు రూ.లక్ష పథకాన్ని ప్రవేశపెట్టి చేతి వృత్తుల వారికి గొప్ప సహాయాన్ని అందిస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేతివృత్తులకు అవసరమైన సాంకతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు ముందుకు రావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం పునర్ నిర్మాణంలో భాగంగా సకల వృత్తులను ఆధునీకరించుకొని పునర్ నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే గౌడ కులస్థులకు చెట్టుపై నుండి పడి ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు వెంటనే ఇస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు తెలంగాణ రాష్టం అవతరణ తర్వాత సంపూర్ణ సహకారం అందించి ఆ వృత్తిని ఆదరించారన్నారు. యాదవ వృత్తిలో కొనసాగుతున్నవారికి గొర్రెలు, మేకలను అందించి వారికి అండగా నిలిచారన్నారు. ముదిరాజులకు చెరువుల్లో చేపలు ఉచితంగా పంపిణీ చేయడంతో పల్లెకారుల జీవితాల్లో మార్పు వచ్చిందనా న్నరు. పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికార యంత్రాంగం ప్రణాళికలతో ముందస్తు చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.సోమవారం రోజు సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్,కీటకజనిత వ్యాధుల నిర్మూలనకు జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో డయేరియా,మలేరియా వంటి వ్యాధులు ఏ ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.కోవిడ్ సమయంలో జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలు మాదిరిగానే ఈ సీజన్‌లో ప్రజలలో చైతన్య పరుస్తూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఇంటింటి చెత్త సేకరణ,డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహించాలని,మంచినీటి కుళాయిలను నిరంతరం శుభ్రపరచాలని అన్నారు.విద్యాసంస్థలు,వసతి గృహాల్లోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రార్థన సమయంలో వివరించవలసిన బాధ్యత ఆయా యాజమాన్యం,అధికారులపై ఉంటుందని అన్నారు.విద్యార్థులకు వర్షాకాల సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ముఖ్యంగా హ్యాండ్ వాష్‌లపై విస్తృత అవగాహన కల్పించాలని,ప్రాక్టికల్‌గా వివరించాలని అన్నారు.జిల్లాస్థాయి అధికారులు వారి ఆదీనంలోని పాఠశాలలు,వసతి గృహాల అధికారులతో జూమ్ సమావేశాలు నిర్వహించి వివరించాలని అన్నారు.విద్యార్థులకు వేడి భోజనం,వేడి త్రాగునీరు అందించాలని సూచించారు.విద్యాసంస్థలు,హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు.మండల స్థాయి అధికారుల క్షేత్ర పర్యటనలు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.పాఠశాలలు,వసతి గృహాల ఆవరణలలో దోమలు నిర్మూలనకు పిచికారి చేయాలని,దోమలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వలను తొలగించాలని అన్నారు.గృహాల్లో పూలకుండీలు,కూలర్లు,కొబ్బరి బొండాలు,టైర్లు, ట్యూబ్‌లలో నీటి నిల్వలను తొలగించాలని అందుకు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్షాభావ సీజన్‌లో పట్టణ ప్రాంతాల్లో కేసులు నమోదు కావడం జరిగిందని,ఈ సంవత్సరం జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా,వాధ్యులు ప్రబలకుండా ముందస్తు చర్యలు పంచాయతీ,మున్సిపల్,తదితర సంబంధిత శాఖల సమన్వయంతో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు,డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు,అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా సమాచార శాఖ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి సీజనల్ వ్యాధులపై గ్రామా గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మినారాయణ,జిల్లాపంచాయతీ అదికారి దేవరాజ్,మున్సిపల్ కమిషనర్,జిల్లా సంక్షేమ అధికారి నరేష్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లాపౌరసంబంధాల అధికారి భీమ్‌కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను పరిశీలించి

# వెంటనే పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చే ఆర్జీలను నిశితంగా పరిశీలించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అభ్యర్థన ధరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.భూమి సమస్యలు,ఫించన్లు,ఉపాధి,రుణాలు,దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాల మంజూరు,తదితర అంశాలకు సంబంధించిన 22 సమస్యలపై ఆర్జీలు ప్రజావాణిలో రావడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనాధికార,అనుమతిలేని భవన నిర్మాణాలు జరిగినట్లయితే నిబంధనల మేరకు కూల్చి వేతలు చేయడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యలకు సంబంధించి ధరణి పోర్టల్ మీ సేవా కేంద్రాల నుండి ధరఖాస్తులు చేసుకోవాలని అధికారులకు సూచించారు.కుటుంబ తగాదాలు,ఇతరత్రా ఆస్తులకు సంబంధించిన సమస్యలపై కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇంటర్,డిగ్రీ చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజావాణి ద్వారా వచ్చే ఆర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలన చేసి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున,జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఓటింగ్‌పై విస్తృత ప్రచారానికి సిద్ధం


**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల దృశ్యా ఓటింగ్‌పై ప్రజలకు అవగాహనను కల్పించే దిశగా జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించడానికి జిల్లా అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోగౌను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జూన్ 22 నుండి జూలై 4వ తేదీ వరకు 12 రోజుల పాటు జిల్లాలోని 2873 బ్యాలెట్ యూనిట్‌లు, 2227 కంట్రోల్ యూనిట్లకు, 2191 వివి పాట్‌లకు ఎఫ్ఎల్సి నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 2807 బియులు, 2222 సియులు, 2187 వివిపాట్‌లు సక్రమంగా ఉండగా మిగిలిన 66 బియులు, 5 సియులు, 4 వివిపాట్‌లు రిజెక్ట్ అవడంతో వాటిని ఎఫ్ఎల్‌సి అనంతరం గోడౌన్‌లోని ప్రత్యేక గదిలో భద్రపరిచి గదిని సీల్ చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గదిని తెరిచి, రిజెక్ట్ అయిన వాటిని ఈసిఐఎల్, హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వవహణ, ఓటింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలోని రిటర్నింగ్ అధికారులతో పాటు కలెక్టర్ కార్యాలయంలో, మొబైల్ వాహనాల ద్వారా ఈవిఎం ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా జిల్లాలో ప్రజలకు ఓటింగ్‌పై పూర్తి అవగాహన కల్పించడంతోపాటు ఈసారి జరగనున్న ఎన్నికలలో ఓటింగ్ పర్సంటేజిని పెంచేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గోలి అనీల్‌కుమార్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఎం.వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్.శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి వినిత్‌లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పర్కిరించండి

**- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్ల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు అదేశించారు.సోమవారం సమీకృత కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ 60దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు.ఫిర్యాదులను శాఖల వారిగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని,తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జిదారుడికి తెలియజేస్తు లిఖిత పూర్వకంగా వివరణ అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాస్ వేములవాడ అర్‌డివో పవన్‌కుమార్, జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకం అర్హులైన వారందరికీ

# ఇవ్వాలని డిహెచ్‌పిఎస్ వినతి

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** దళిత హక్కులపోరాటసమితి డిహెచ్‌పిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిపల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి బోయిన తిరుపతి అధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ గారాకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని,దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యంలేకుండా జిల్లా కలెక్టర్ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు.గృహలక్ష్మి దరఖాస్తూ చేసుకున్న ప్రతి ఒక్కరికి వర్తింప చేయాలని,ప్రభుత్వ భూముల్లో నివాసములంటున్న పేదలకు జీఓ58,59 ప్రకారం ఇళ్ల పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తు అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ గారికి వనతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గంగిపల్లి శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి, దేవుని భాస్కర్, కవ్వంపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## భగవతితో విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భగవతి పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. చిన్న జీయర్ స్వామి ఆశ్సీసులతో వికాస తరంగి వారు జూన్ 3న గురుపూర్ణిమ సందర్భంగా పలు పాఠశాల విద్యార్థులకు సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో పదవ తరగతికి చెందిన బేబీ సాత్విక రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, బేబీ శ్రీవాణి, బేబీ ప్రణతి జిల్లాస్థాయిలో తమ ప్రతిభను చాటుతూ బహుమతులను గెలుచుకున్నారు. వీరికి పాఠశాల చైర్మన్ బి.రమణారావు తమ అభినందనలు తెలియజేస్తూ బహుమతి ప్రధానం చేశారు. వీరికి సహకరించిన ఉపాధ్యాయులను కూడా అభినందించారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ప్రతీ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలియజేశారు.




## ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో క్లోరినేషన్ చేపట్టాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో క్లోరినేషన్ చేపట్టాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణకు జెఎన్‌టియుహెచ్ జెఎసి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బిసి సంఘం నాయకులు స్వామి వివేక్ పటేల్ వినతి పత్రం అందజేశారు. డయేరియా, వైరల్ ఫీవర్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అధికారులు చొరవ తీసుకొని ప్రజల బాగోగులు చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు.

